దర్శించండి - తరించండి



స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, పలువురు నేతలు

-అమరావతి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :

| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 25 Vol.No : 25 | సంచిక : 17 Issue No : 17 | ది. 15-4-2026 Date : 15-4-2026 | బుధవారం Wednesday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/- |
|---|---|---|---|---|---|---|

# 45 లక్షల మందికి క్వాంటం, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ

- క్వాంటం మౌలిక సదుపాయాలతో రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం
- ఔషధాల నుంచి క్రయోజెనిక్స్ వరకూ పరిశోధనలకు కేంద్రంగా క్వాంటం వ్యాలీ
- ఎస్ఆర్ఎం, మేధాటవర్స్‌లోని 1 ఎస్,1క్యూ క్వాంటం టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌లో ఓ సరికొత్త టెక్ అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ఆవిష్కృతమైంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరంలోని మేధా టవర్స్ వద్ద ఏర్పాటు చేసిన 1 ఎస్, 1 క్యూ క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్ పాడ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను ప్రారంభించిన అనంతరం క్వాంటం రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.."ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్టమొదటి క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని ప్రారంభించటం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధాటవర్స్‌లో 1 క్యూ పేరిట మరో క్వాంటం సిస్టం ఏర్పాటు చేశారు. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. క్వాంటం సైన్స్ వంద ఏళ్లు పూర్తైన సందర్భంగా ప్రపంచ క్వాంటం దినోత్సవం రోజున దీన్ని సాకారం చేసుకుని చరిత్ర సృష్టించాం. విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకుని అమరావతిలో క్వాంటం కంప్యూటర్ రిఫరెన్స్ ఫెసిలిటీని ప్రారంభించుకున్నాం. క్వాంటం టెక్నాలజీని పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచేలా ఈ టెస్ట్ బెడ్‌లను ఏర్పాటు చేయటంపై అందరికీ అభినందనలు. భారత తొలి ఓపెన్-యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలతో పాటు అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తోన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. ఏక్యూవీ ని వేగంగా పూర్తి చేయటంలో సహకరిస్తున్న కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్‌కు ధన్యవాదాలు. అమరావతిలో ప్రారంభమైన 1ఎస్ ,1 క్యూ క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్స్ క్వాంటం ఉపకరణాలను పరీక్షించడానికి, సర్టిఫై చేయడానికి కీలకం. దేశంలోని తొలి క్వాంటం కంప్యూటర్లకు ఆంధ్రప్రదేశ్ వేదిక అయినందుకు గర్విస్తున్నాను. ఐటీ రంగంలో కీలక పాత్ర పోషించిన తెలుగు గడ్డ ఇప్పుడు క్వాంటం టెక్నాలజీకి వేదికగా మారటం సంతోషదాయకం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**క్వాంటం రంగంలో ఆత్మనిర్భర్‌గా ఆంధ్రప్రదేశ్..** "పారిశ్రామిక రంగానికి విద్యుత్ కీలకం, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ ప్రధానం. క్వాంటం సాంకేతికతలో సాధికారిత సాధించిన దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశం ఉంటుంది. భారతీయ పరిశోధకులకు క్వాంటం హార్డ్‌వేర్ పరీక్షించేందుకు అమరావతి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ ప్రధాన కేంద్రం అవుతుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని అమరావతి 1 ఎస్ కంప్యూటర్ పరిశోధనలకు, మేధా టవర్స్‌లోని అమరావతి 1క్యూ కంప్యూటర్ పారిశ్రామిక వినియోగానికి తోడ్పడతాయి. అమరావతిలో ఏర్పాటైన ఈ రెండూ టెస్ట్ ఫెసిలిటీలు క్వాంటం టెక్నాలజీలో దేశ సామర్థ్యాన్ని పెంచాయి. కేవలం 8 నెలల్లోనే క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్సు ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చాయి. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం కంప్యూటర్లను నిర్మించాలని నేను ఇచ్చిన సూచనల మేరకు ఇవి ఏర్పాటయ్యాయి. దేశానికి, ప్రపంచానికి కావాల్సిన క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు కూడా ఇక్కడే తయారు చేసేలా కార్యాచరణ చేపట్టాం. ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, పూణెలోని డీఆర్డీఓ సహా వివిధ సంస్థల భాగస్వామ్యంతో స్వదేశీ టెక్నాలజీతోనే ఈ క్వాంటం టెస్ట్ బెడ్‌లు సిద్ధమయ్యాయి. ఇక వ్యూహాత్మక టెక్నాలజీల్లో భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను. దేశీయంగానే క్వాంటం ఉపకరణాలు తయారు చేయటం ఆత్మనిర్భర్ కార్యక్రమంలో కీలకమైన అంశం. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో రూపొందించుకున్న 10 సూత్రాల్లో డీప్ టెక్ కూడా ఓ కీలకమైన అంశం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ..** "కృష్ణా నదీ తీరంలో ప్రజా రాజధాని అమరావతిని బ్లూ-గ్రీన్ సిటీగా కాలుష్యరహితంగా నెట్ జీరో కాన్సెప్టుతో నిర్మిస్తున్నాం. అమరావతిని శాశ్వత రాజధానిగా పార్లమెంటు చట్టబద్ధత కల్పించింది.

# వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో నిర్మూలించాం

- జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపర్చాం
- గాంధీ, పటేల్, మోదీ పుట్టిన నేలకు రావడం సంతోషంగా ఉంది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం ఐదవ కన్వకేషన్ లో రాష్ట్రపతితో కలిసి పాల్గొన్న కేంద్ర మంత్రి



**గాంధీ నగర్,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో సహా నిర్మూలించాలనే లక్ష్యాన్ని కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దీంతోపాటు జమ్మూ, కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపరిచామన్నారు. సమగ్ర పాలన, అంతర్-ఏజెన్సీ సమన్వయం, లక్ష్యాధారిత అంతర్గత భద్రతా నిర్వహణ దిశగా జరిగిన విస్తృత మార్పుద్వారా ఈ ఫలితాలు వచ్చాయన్నారు. గుజరాత్ లోని గాంధీనగర్ రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఐదవ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్రభాయి రజనీకాంత్ పటేల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తోపాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ఏమన్నారంటే... గుజరాత్ ఈ పవిత్ర భూమిపై నేడు రావడం నాకు అపారమైన ఆనందాన్ని కలిగిస్తోంది. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, దయానంద సరస్వతి, ప్రధాన మంత్రి మోదీ వంటి మహానుభావులు పుట్టిన గుజరాత్ కు రావడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం ఐదవ కన్వకేషన్ వేడుక సందర్భంగా డిగ్రీ పట్టా పొందిన విద్యార్థులకు అభినందనలు. రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం ఉన్నత విద్యా సంస్థ మాత్రమే కాదు, జాతీయ ప్రాధాన్యత కలిగిన సంస్థ కూడా. ఇది జాతీయ భద్రత, పోలీస్ వ్యవస్థ, వ్యూహం, చట్టం, సాంకేతికత, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి వంటి రంగాల్లో భారతదేశ దీర్ఘకాల అవసరాలను తీర్చడానికి స్థాపించబడింది. భారత సాయుధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాలు, కేంద్ర మరియు రాష్ట్ర పోలీసు సంస్థలు, గూఢచారి దర్యాప్తు సంస్థలు కలిసి భారత విస్తృత భద్రతా వ్యవస్థను నిర్మిస్తున్న ప్రతి ఒక్కరి సేవలను నేను అభినందిస్తున్నా. వీరిలో ప్రతి ఒక్కరికీ ప్రత్యేక పాత్ర ఉన్నప్పటికీ, అందరూ ఒకే జాతీయ లక్ష్యం కోసం అనుసంధానమై ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలలో, భారత ప్రభుత్వం అంతర్గత భద్రతా వ్యవస్థలో కీలకమైన మార్పులు చేసింది. గృహ మంత్రిత్వ శాఖ ఉగ్రవాద వ్యతిరేక చర్యలు, సైబర్ భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, నూతన న్యాయ చట్టాల అమలు మరియు సమన్వయ భద్రత--అభివృద్ధి వ్యూహం ద్వారా వామపక్ష ఉగ్రవాదాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించడంలో పురోగతి సాధించింది. భారత ప్రభుత్వం 31 మార్చి 2026 నాటికి వామపక్ష ఉగ్రవాదాన్ని మూలాలతో సహా నిర్మూలించాలనే సంకల్పాన్ని ప్రకటిండమే కాకుండా విజయవంతంగా లక్ష్యానక్ని చేరుకుంది. జమ్మూ, కాశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపరిచింది. సమగ్ర పాలన, అంతర్-ఏజెన్సీ సమన్వయం, లక్ష్యాధారిత అంతర్గత భద్రతా నిర్వహణ దిశగా జరిగిన విస్తృత మార్పుద్వారా ఈ ఫలితాలు వచ్చాయి. "ఈరోజు రక్షణ రంగంలో అనేక సవాళ్లు ఉన్నాయి. ఇప్పుడు కేవలం శారీరక సామర్థ్యం మాత్రమే సరిపోదు." అని "టెక్నాలజీని అర్థం చేసుకునే, మానవ మనస్తత్వాన్ని గ్రహించే, యువతతో సంభాషించే విధానాలను తెలిసి సమగ్ర శిక్షణ పొందిన మనుషుల అవసరం ఉందని ప్రధాని మోదీ ఈ విశ్వవిద్యాలయాన్ని దేశానికి అంకితం చేస్తూ స్పష్టంగా చేసిన వ్యాఖ్యలు మీ అందరికీ అనుసరణీయం. అట్లాగే "ఈ రంగంలో ప్రాథమిక మార్పు రావాలంటే ప్రొఫెషనలిజం ఉండాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2022 కన్వకేషన్ వేడుకలో భద్రత గురించి చేసిన వ్యాఖ్యలను దృష్టిలో ఉంచుకుని మిమ్మల్ని ఒక నిపుణుడిగా మాత్రమే కాకుండా నిజమైన కర్మయోగిగా తీర్చిదిద్దుతోంది. భద్రత మరియు స్వేచ్ఛ ఒకదానిని మరొకటి బలపరచేలా ఉండడాలే తప్ప బలహీనపరచకూడదు. అట్లాగే సాంకేతికత న్యాయానికి సేవ చేయాలి. జాతీయ సేవకు ధైర్యం, వ్యక్తిత్వం రెండూ అవసరం. జాతీయ రక్షా విశ్వవిద్యాలయం పై అంశాలతో విద్యార్థులను సిద్ధం చేసింది. జాతీయ రక్షా విశ్వవిద్యాలయం కులపతి, అధ్యాపకులు, అధికారులు, సిబ్బందికి భారత అంతర్గత భద్రతా ప్రాధాన్యాలకు అనుగుణంగా ఈ సంస్థను నిర్మించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. పట్టభద్ర విద్యార్థులకు, వారి కుటుంబాలకు మరొకసారి శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మీరు ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, భారతదేశం పట్ల గాఢమైన కర్తవ్యనిబద్ధతతో ముందుకు సాగాలని ఆశిస్తున్నా అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# ధర్మయుద్ధంగా మారిన ధర్మదీక్ష

- విషమించిన రామచంద్రయాదవ్ ఆరోగ్యం..
- దీక్షను విరమించాలని రామచంద్రయాదవ్ పై డాక్టర్లు, వివిధ సంఘాలు, రాజకీయపార్టీల నాయకుల ఒత్తిడి
- బిసి ధర్మ దీక్షను విరమించిన రామచంద్రయాదవ్
- ఇది ముగింపు కాదు... ఇకపై ధర్మయుద్ధం కొనసాగుతుందని రామచంద్రయాదవ్ ప్రకటన
- రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తత, అరెస్టులు
- వెల్లువెత్తిన మద్దతు





బీసీధర్మదీక్షవిరమణ





**మంగళగిరి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** బీసీల హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ చేపట్టిన "బీసీ ధర్మదీక్ష" నాలుగో రోజున తీవ్ర ఉద్రిక్తతల మధ్య ముగిసింది. నాలుగు రోజులుగా నిరాహారంగా ఉన్న ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా మారడంతో, వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ, కాపు సంఘాల పెద్దల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో ఆయన తన దీక్షను విరమించారు. అయితే, ఇది కేవలం విరామం మాత్రమేనని, బీసీల హక్కుల సాధన కోసం తన పోరాటం ఇకపై "ధర్మయుద్ధం"గా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. నాలుగో రోజు దీక్ష కొనసాగుతున్న సమయంలో ఆరోగ్యం క్షీణించడంతో, ఆగ్రహించిన ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు అనేక చోట్ల ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బిసి ధర్మ దీక్షా శిబిరం వద్ద అరెస్టులకు దారితీశాయి. ఈ నేపథ్యంలో, రామచంద్రయాదవ్ ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన చెందిన నాయకులు, ఆయన దీక్షను విరమించాలని కోరారు. వారి విజ్ఞప్తిని మన్నించి, భవిష్యత్ పోరాటాన్ని మరింత ఉధృతం చేసే లక్ష్యంతో ఆయన దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు, దీక్షా శిబిరం నుంచి మాట్లాడిన రామచంద్రయాదవ్... ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోరాడుతుంటే, ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తోంది. అందుకే ఐదు ప్రధాన డిమాండ్లతో ఈనెల 11న నిరవధిక నిరాహార దీక్షకు కూర్చున్నాను," అని ఆయన అన్నారు.

**ఇది కౌరవ ప్రభుత్వం.. అమరావతి, పోలవరం చంద్రబాబు ఏటీఎంలు..** "నాలుగో రోజు దీక్ష కొనసాగుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి కూడా స్పందించకపోవడం ఈ దోపిడీ, కుటుంబ పార్టీలకు బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని బయటపెడుతోంది. రాష్ట్రంలో ఉన్నది కూటమి ప్రభుత్వం కాదు, చంద్రబాబు అనే రాక్షసుడి పరిపాలనలో కొనసాగుతున్న కౌరవ ప్రభుత్వం," అని ఆయన తీవ్రంగా విమర్శించారు. "చంద్రబాబు తన రాజకీయ జీవితమంతా ప్రజలను వంచించి, దోపిడీ చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఎపి అంటే అమరావతి, పోలవరం అని ఆయన చెప్పేది అభివృద్ధి కోసం కాదు, అవి ఆయన కుటుంబం ఏర్పాటు చేసుకున్న రెండు ఏటీఎంలు. పోలవరం ఒక ఏటీఎం అని సాక్షాత్తూ ప్రధాని మోదీయే చెప్పారు. ఇప్పుడు అమరావతి అనే మరో ఏటీఎంను పెట్టుకుని, వేల ఎకరాలు సేకరించి తన బినామీలకు కట్టబెడుతున్నారు," అని రామచంద్రయాదవ్ ఆరోపించారు.

**సీఎం ఇంటి నుంచే అవినీతి మొదలు..** "అమరావతి అవినీతిని చంద్రబాబు తన కుటుంబం నుంచే మొదలుపెట్టారు. సేవా సంస్థ పేరుతో తన కోడలి పేరిట ఐదు ఎకరాల ఇరవై సెంట్ల స్థలంలో అక్రమంగా అధికార నివాసం నిర్మిస్తున్నారు. ఇది అమరావతి ఏటీఎంలో ఆయన చేసుకున్న మొదటి విత్‌డ్రాయల్. దీనిపై పూర్తి ఆధారాలున్నాయి, త్వరలో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాను," అని ఆయన హెచ్చరించారు. అమరావతి చంద్రబాబు కుటుంబ ఆస్తి కాదని, రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిందని నిరూపించే వరకు, బీసీలకు వెయ్యి ఎకరాలు కేటాయించే వరకు తన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# ఏ మొహం పెట్టుకొని జువ్వల దిన్నెకు వెళతావు?


## -జగన్ కు మంత్రి అనగాని సూటి ప్రశ్న



**అమరావతి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** తండ్రి రాజశేఖర్ రెడ్డి అదికారంలో ఉన్నప్పుడు జువ్వల దిన్నె హర్బర్, రామయపట్నం పోర్టు రాకుండా అడ్డుకునేలా జీవోలు ఇప్పించిన జగన్ రెడ్ ఏ మొహం పెట్టుకొని నేడు జువ్వల దిన్నె పర్యటనకు వెళ్తున్నాడని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. క్రిష్ణ పట్నం పోర్టుపై ఆధిపత్యం సాధించి ఆ పోర్టు నుండి సోమ్ములు వసూలు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉండగా తీరం వెంట మరో పోర్టు గానీ, హర్బర్ గానీ నిర్మించడానికి వీల్లేదంటూ జీవో నెం. 40 ఇచ్చింది వాస్తవం కాదా అని మంత్రి అనగాని ప్రశ్నించారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే జువ్వల దిన్నె హర్బర్, రామయపట్నం పోర్టు పనుల్లో కదలిక వచ్చిందన్నారు. ఆ కాలంలో కేంద్రంలో ఉన్న బిజెపితో టీడీపీ ప్రభుత్వానికి సఖ్యత లేనప్పటికీ సీనియర్ నేత వెంకయ్యనాయుడు సహకారంతో 288 కోట్లతో జువ్వెల దిన్నె హర్బర్ ను 2019 మార్చిలోనే టీడీపీ ప్రభుత్వం సాధించిందన్నారు. ఆ తర్వాత ఎన్నికల్లో గెలిచిన వైసీపీ పార్టీ జువ్వెల దిన్నె హర్బర్ కాంట్రాక్టులు ఇచ్చి సోమ్ములు చేసుకుందే తప్ప ఐదేళ్ల కాలంలో దాన్ని పూర్తి చేయలేకపోయిందని చెప్పారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క హార్బర్ ను గానీ, ఒక్క పోర్ట్ ను గానీ పూర్తి చేసింది లేదన్నారు. కానీ ఇప్పుడు జువ్వల దిన్నె హర్బర్ ను ప్రయివేట్ పరం చేస్తున్నారంటూ జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. స్థానికంగా ఉన్న మత్స్యకారులను రెచ్చగొట్టి వారి నోట్లో మన్ను పోయాయాలని చూస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్ గా జువ్వలదిన్నెను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్ మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏపీ మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్ గా నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధి చేశామని, హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నామయని భరోసా ఇచ్చారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రాబోతున్న తరుణంలో చూసి తట్టుకోలేని జగన్ రెడ్డి చిచ్చు పెట్టేందుకే జువ్వల దిన్నె పర్యటనకు వస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు.

# సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

- 1,549 కేసులు నమోదు
- 1,344 అరెస్టులు
- 4,529 పోస్టుల తొలగింపు
- డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరిక



**అమరావతి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్తా సోషల్ మీడియా సంబంధిత కేసులను సమీక్షించి, చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేయడంపై కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఎక్స్ ఇన్స్టాగ్రామ్ వేదికల్లో కొందరు వ్యక్తులు మరియు వ్యవస్థీకృత బృందాలు అవమానకర వ్యాఖ్యలు, రాజకీయ ప్రేరిత పోస్టులు, సామాజిక ఉద్రిక్తతలు రేకెత్తించే సందేశాలు, తప్పుడు ప్రచారం మరియు వదంతులను వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇవి ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే తీవ్రమైన నేరాలుగా పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా "జీరో టోలరెన్స్" విధానాన్ని కఠినంగా అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ 1,549 కేసులు నమోదు చేసి, 1,344 మందికి పైగా అరెస్టులు చేసినట్లు వెల్లడించారు. అదనంగా 4,529 చట్టవిరుద్ధ పోస్టులను తొలగించినట్లు తెలిపారు. చట్టపరమైన చర్యలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 మరియు భారతీయ న్యాయ సంహిత 2023 కింద తీసుకుంటున్నారు. ఇందులో సెక్షన్ 111 (ఆర్గనైజ్డ్ క్రైమ్) వంటి కఠిన నిబంధనలు కూడా వర్తింపజేస్తున్నారు. అదేవిధంగా, భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 నిబంధనల ప్రకారం, నిందితులు ఉద్దేశపూర్వకంగా విచారణకు హాజరుకాకుండా తప్పించుకునే పరిస్థితుల్లో కూడా 'ట్రయల్ ఇన్ ఆబ్సెంట్' విధానం అమలు చేయబడుతుంది. కోర్టు సమన్లు, వారెంట్లు జారీ అయినప్పటికీ హాజరు కాకపోతే, వారి గైర్హాజరీలోనే విచారణ కొనసాగించి తీర్పు ఇవ్వబడుతుంది. దీని ద్వారా న్యాయ ప్రక్రియ ఆలస్యం కాకుండా కొనసాగించబడుతూ, నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోకుండా నిరోధించబడతారు.

## ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ

### ఇ ప్రొక్యూర్ మెంట్ నోటీసు (2వ పిలుపు)

ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా పోలుకొండ గ్రామం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా నందు గల శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవాలయమునకు ప్రదక్షణ చప్టా వేయుటకు రూ.6.50 లక్షలకు టెండరు పిలుచుట జరుగుచున్నది.

ఇతర వివరములకు వెబ్ సైట్ www.apeprocurement.gov.in నందు చూడగలరు.

ది.14-4-26, పోలుకొండ — ఇట్లు : కార్యనిర్వాహక అధికారి

# ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు రేపు విడుదల

**అమరావతి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలు రేపు (ఏప్రిల్ 15) విడుదల కానున్నాయి. ఉదయం 10:31 గంటలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మంత్రి స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఫలితాలను సులభంగా, వేగంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం రెండు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ resultsbie.ap.gov.in లో చూసుకోవచ్చు. దీనితో పాటు, సాంకేతికతను ఉపయోగించుకుంటూ తొలిసారిగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలను పొందే సరికొత్త సదుపాయాన్ని కల్పించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత, సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలనకు కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సంబరాలను మనం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సీసాని ప్రకాష్,సీనియర్ నాయకులు జయరాజు లక్ష్మయ్య లాజరు, జయకర్,లింగాల వెంకటరత్నం, తిరుపతిరావు భాస్కరరావు, సుదర్శనం, షరీఫ్ విక్రం, ప్రదీప్, ఆలీ, ఎంపీటీసీ తిరుపతిరావు, బాజీ బాబా, రామవరపు శ్రీను, వెంగళ బ్రదర్స్ శీలం శ్రీను, నాంచారయ్య దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జన్మదినోత్సవ కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, డైరెక్టర్ పల్లెపాం రాంబాబు టిడిపి నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## కిమ్స్ లో ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి



**అమలాపురం,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు కిమ్స్ ఆసుపత్రిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్తగా డా. అంబేద్కర్ దేశానికి చేసిన సేవను గుర్తుచేశారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే భారతదేశం వైవిధ్యంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు మన దేశ పురోగతిలో భాగస్వాములం కాగలమన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఉపాధ్యక్షుడు మోహన రాజు కిమ్స్ డీన్ డా.ఆనంద్ ఆచార్య,మెడికల్ డైరెక్టర్ డా.హరి కిరణ్ వర్మ , సి.ఏ.ఓ.రఘు , మానవ వనరుల జి.ఎం.రాధా మనోహర్, విజిలెన్సు సెక్యూరిటీ జి.ఎం. కిరణ్,కిమ్స్ వైద్యులు, వైద్య విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## జి.కొండూరు జి.పి లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**జి.కొండూరు,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగే శ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. అనంతరం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. గ్రామ ప్రత్యేక అధికారి బి.వి.రామకృష్ణ నాయక్ అంబేద్కర్ రాజ్యాంగం, ఆయన ఆశయాలను గుర్తుచేశారు.గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పటాపంచల నరసింహారావు, గ్రామ సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నా రు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు...
## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

**తెలంగాణ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్, నిర్మల్, కరీంనగర్, వనపర్తి, కొమురంభీమ్ తదితర జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో బుధవారం వడగాలులు వీచే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఎండ తీవ్రత 41 నుంచి 44 డిగ్రీల వరకు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

## జి.కొండూరు సినిమాహాల్ సెంటర్ లో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు
### అంబేద్కర్ కి నివాళులర్పించిన టీడీపీ నాయకులు, ఎస్సీ కాలనీ వాసులు



**జి.కొండూరు,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ లో జి.కొండూరు తెలుగుదేశం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, ఐ డి సి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, మైలవరం నియోజక వర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), గ్రామ పార్టీ కార్యదర్శి బడుగు రమేష్ (బుజ్జి బాబు),మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య, టి ఎన్ టి యు సీ మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు బూరుసు శివ,బేతపూడి చిన నరసయ్య,కందుల విశ్వ కుమార్, నక్కనబోయిన తిరుపతిరావు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి,ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేశారు.అనంతరం ఒక్కొక్కరిగా నాయకులు మాట్లాడుతూ కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి బి.ఆర్. అంబేద్కర్ ఎదిగారని కొనియాడారు.సాంఘిక, ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని అన్నారు.ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 కి సమాచారం అందించాలి

**విస్సన్నపేట,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, పంచాయతీరాజ్ డి ఈ లక్ష్మణ రావు, లయన్స్ అధ్యక్షురాలు రాయల అరుణకుమారి, రీసర్వే డిటి భాస్కర్ ఫైర్ అధికారి ఎస్ కే జాన్ అహ్మద్ తదితరులు ఆవిష్కరించారు. అజ్ఞామాపక కేంద్ర ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు జాతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి అగ్ని భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. సాధారణ జాగ్రత్తలు వంటింటి జాగ్రత్తలు ప్రమాదవశాత్తు బట్టలకు నిప్పంటుకున్న సమయంలో తీసుకోవలసిన ప్రక్రియ ఇంటి నందు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవలసిన ప్రికాషన్స్ విద్యుత్తు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు పాఠశాలలో ఆసుపత్రిలో వాణిజ్య సముదాయాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సి చర్యలు గోదాములు, గిడ్డంగులలో అగ్ని ప్రమాదాలు నివారణ, కర్మాకారాలలో అగ్గి ప్రమాదాల నివారణకు ఉద్యోగులందరినీ అగ్ని ఉనికి ప్రదేశాలు గుర్తించేటట్లు చేయటం వారికి బేసిక్ ఫైరు ఫైటింగ్ లో శిక్షణ అందించటం అగ్ని ప్రమాదాలు జరుపగల ప్రదేశాల ను గుర్తించి అగ్ని రవ్వలు మిషనరీ బెల్టులు పులిలు, విద్యుత్ పరికరాల నుంచి రాలకుండా జాగ్రత్త తీసుకోవడం వన్డే స్వభావం గల వస్తువుల



ను అవకాశమున వస్తువులను వేరుగా నిలవ చేయడం వెల్డింగ్ కటింగ్ మరియు ఇతర వేడిమితో కూడుకున్న పనులు చేసేటప్పుడు నైపుణ్యం కలిగిన వ్యక్తులు నిర్వహించటం పాడైన విద్యుత్ వైర్లను ఉపయోగించకుండా ఉండటం షార్ట్ సర్క్యూట్ జరగకుండా నివారించటం తదితర జాగ్రత్తలను తెలియజేసి అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి సభ్యులు లలితా రామకృష్ణ, వికాస్ టెక్నో విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ర్యాలీని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు సంయుక్తంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవం నిర్వహించిన టీడీపీ నేతలు.....

**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ములో అన్ని గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత, "భారత రత్న " డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు లో బైపాస్ రోడ్డు మాలపల్లి వద్ద పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్ బోళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నిర్వహించడం జరిగింది, అలాగే తిరుపతమ్మ ఆలయ సెంటర్ లోఉన్న త్రిమూర్తులు అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావు పూలే, బాబు జగ జీవనరావు,విగ్రహాల కు ఈ కూడ పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించిన్నారు. కార్యక్రమానికి ముఖ్య అదితిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముందుగా , స్థానిక నేతలు మాజీ జెడ్ పిటి సి గజ్జి కృష్ణ మూర్తి, ముళ్లపాటి ప్రసాద్ మాస్టారు, బోళ్ల రవికుమార్ ముళ్ల గిరి రాంబాబు, బుద్ధా రమణ మరియు ప్రజల సమక్షంలోఅక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద 135 వ వసంతాల జయంతి ఉత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి అమోఘమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య మరియు స్వాభిమానమే అంబేద్కర్ ఆశయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత విద్యను ఆయుధంగా తీసుకుని ఎదగాలని, సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు.అంబేద్కర్ చూపిన మార్గంలో నడిస్తేనే సమాన హక్కులు కలిగిన సమాజాన్ని నిర్మించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కొలిపాక బ్రాహ్మం, చుంచు రమేష్ బాబు,నల్లపునేని కొండ,కాకాని బ్రాహ్మం,మహమ్మద్ అజాద్,బొల్లం లింగయ్య, గుగులోత్తు రమేష్, ముళ్లపాటి రాము, జిల్లేపల్లి ప్రభాకర్, చిన్నారి, ముళ్లపాటి ప్రభాకర రావు, తాడపునేని సత్యం బాబు,కాటయ్య, కోట రాజా, పొట్టపింజరు రాము,కంచపోగు రవి, గుండ్ర రమేష్, ముళ్లగిరి ల క్ష ణ రావు,పణితి. ప్రతాప్,గుండ్ర రాజకపుర్, తుమ్మల కార్తీక్,గణేష్ పెనుగొండ కొండలు, కంభం చిరంజీవి, గజ్జి శివా,తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు...

## బంటుమిల్లి మండలం లో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు....

**కృత్తివెన్ను,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిధిలోని బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్ మల్లేశ్వరం ముంజులూరు గ్రామాలలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బంటుమిల్లి గ్రామంలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజంలో అసమానతలను, కులవివక్షలను రూపుమాపి, ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమాన హక్కులను కల్పించిన దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దళితులు అణగారిన వర్గాల వారు కూడా చట్ట సభలలో ఎన్నికయ్యారు అంటే అంబేద్కర్ యొక్క కృషి ఫలితమే ఈరోజు మన దేశంలో అత్యున్నతమైన పదవి - రాష్ట్రపతిగా ఒక దళిత మహిళ నియమించబడ్డారంటే అది మహనీయులు అంబేద్కర్ చలవే ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత విద్యలో బాగా రాణించి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి రాబోయే తరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు చెప్పులు పంపిణీ

- పేదరికంలో కూడా పరులకు సహాయపడిన యాకోబు అభినందనీయులు
- రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాదిగ



**నందిగామ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** డా:బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతినీ పురస్కరించుకుని మండల పరిధిలోని పెద్దవరంగ్రామంలో మార్కపూడి రమేష్ కుమారుడు మార్కపూడి వరుణ్ కార్తీక్ జ్ఞాపకార్థం వారి పెద్దనాన్న మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మార్కపూడి యాకోబు దంపతులు,కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని 45మంది వృద్ధులు, వితంతువులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎం.ఆర్.పి.ఎస్ ఆంధ్ర వ్యవస్థాపక అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాదిగ పాల్గొని చెప్పుల పంపిణీ అనంతరం మాట్లాడుతూ యాకోబు దంపతులు కార్తీకని గుర్తు చేసుకుంటూ,పేదరికంలో ఉండికూడా ఉన్నదానిలోకొంత తల్లులు,తోబుట్టువుల్లాంటివారికి సాయపడేవిధంగా చెప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమైన కార్యక్రమం అని కొనియాడారు. అలాగే పాస్టర్ ఉలవలపూడి రవీంద్రబాబు దంపతులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ అల్పాహారం ఏర్పాటుచేసారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఉలవలుపూడి రవీంద్రబాబు దంపతులు,పాస్టర్ మార్కపూడి జ్ఞానానందం,పాస్టర్ మార్కపూడి పెద్దిరాజు,పాస్టర్ మార్కపూడి డానీ,పాస్టర్ బంక దేవదాసు,పాస్టర్ కన్నెగంటి లాజర్,పాస్టర్ మార్కపూడి సంగయ్యన్న, ఎం ఆర్ పి ఎస్ ఆంధ్ర నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ వేల్పుల రమేష్ మాదిగ, కోఇన్చార్జ్ యద్దనపూడి లక్ష్మణ్ మాదిగలు పాల్గొన్నారు.

## పెడనలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



**పెడన,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** పెడన పట్టణంలోని తోటమూల సెంటర్లో ఉన్న డాక్టర్ భీమ్ రామ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గూడవల్లి కృష్ణార్జున రావు. వారితో పాటుగా కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు కృష్ణా జిల్లా కార్యదర్శి బెల్లంకొండ లక్ష్మణ రావు టౌన్ ప్రెసిడెంట్ ఇనుమర్తి శ్రీనివాసరావు టౌన్ గౌరవ అధ్యక్షులు బళ్ళ సాంబశివరావు పిచ్చుక ప్రసాద్ రావు బి. ర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే విధంగా యువత ముందుకు రావాలి - ఎస్ఐ.అర్జున్....



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు డోన్ సెంటర్ వద్ద 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి., ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎమ్మెస్ కే అర్జున్ పాల్గొని చిన్నతనం నుంచి అంబేద్కర్ ఏ విధంగా కష్టపడి చదివి పైకి వచ్చాడు యువతకు తెలియజేస్తూ ఆ విధంగా యువత ముందుకు అడుగులు వేసి ఆయన ఆలోచనలు ఆయన ఆశయాలు నెరవేర్చే విధంగా యువత ముందుకు పోయి చదువుకొని పైకి రావాలని అంబేద్కర్ ఆశయాలు పాటించే వారికి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి, వార్డు మెంబర్ వేల్పుల మాధవి హెడ్ కానిస్టేబుల్ జొన్నల గడ్డ గోపాలరావు, మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి బోళ్ల రవికుమార్, సిఐటీయూ నాయకులు ధార నాగేశ్వరరావు ఉపాధ్యాయులు మల్లంపల్లి రామ తులసమ్మ జొన్నలగడ్డ ఉమామహేశ్వరి బొద్దుకోల కోటేశ్వరరావు అంబేద్కర్ యూత్ సభ్యులు కొచ్చర్ల శీను జొన్నలగడ్డ చిన్న గోపాలరావు ఐదు మళ్ల గోపాలరావు జంగం కాలేశ్వరరావు జంగం గౌతం దొడ్ల వంశీ గేరా తంబి నంబూరు కిరణ్ పాల్గొన్నారు..

## భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్..



**కోడూరు,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** భారత్ రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండె శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోడూరు శివారు నాయుడు పేటలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక టీడీపీ నేతలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను గూర్చి కొనియాడారు.పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృత్తివెన్నులో ఘనంగా అంబేద్కర్ జయంతి



**కృత్తివెన్ను,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల పరిధి లోని సీతనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నందు మంగళవారం అంబేద్కర్ వేడుకలు నిర్వహించారు. కృత్తివెన్ను డిప్యూటీ తహసిల్దార్ శశి కుమార్ ఎస్సై పైడి బాబు మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తాసిల్దార్ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహానేత ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను తహసిల్దార్ శశికుమార్, ఎస్ ఐ పైడి బాబు, టిడిపి సీనియర్ నాయకుడు పిన్నింటి రత్తయ్య, మరియు మండల జై భీమ్ కమిటీ సభ్యులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## దళిత బహుజన ఐక్యవేదిక అంబేద్కర్ జయంతి సంబరాలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** స్థానిక అంబేద్కర్ సెంటర్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి ఎస్ఐ అర్జున రాజు పూల దండ వేసి సెల్యూట్ చేశారు. దళిత బహుజన ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు కొండా రాజకుమార్ ల సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనే లక్ష్యం!!

**● ఆర్జీ1లో అంబరాన్నంటిన అంబేడ్కర్ జయంతి ● విద్యార్థులకు బహుమతుల ప్రదానం ● కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు**



పెద్దపల్లి/గోదావరిఖని: ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం ఏరియా–1 పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జి.ఎం. డి. లలిత్ కుమార్ గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జి.ఎం. కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం బాబాసాహేబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, వివక్షను ఎదిరించి ఉన్నత విద్యను అభ్యసించి, ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయమైన భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనలో అందరూ సమైక్యంగా ఉండి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేయగా, సింగరేణి సాంస్కృతిక కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు. చివరగా కేక్ కట్ చేసి అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యాంగ నిర్మాత సేవలను స్మరించుకున్నారు.

# ఎమ్మెల్యేపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!!

**● ప్రజా ప్రతినిధా లేక గూండానా? ● ప్రశ్నిస్తే నరుకుతారా? ● కాంగ్రెస్ అరాచక పాలనపై గర్జించిన వ్యాల్ల హరీష్ రెడ్డి**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనుసరిస్తున్న తీరుపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ప్రజా ప్రతినిధి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలోనే "ప్రశ్నిస్తే నరుకుతాం" అని గూండా తరహాలో వ్యాఖ్యానించడం నియంతృత్వ ధోరణికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. రామగుండం నియోజకవర్గంలో అర్ధరాత్రి కూల్చివేతలతో వ్యాపారులను, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజా పాలన కాదని, ఇది ముమ్మాటికీ ప్రజా కంటక పాలన అని హరీష్ రెడ్డి విమర్శించారు. ఓటు వేసిన ప్రజలను, ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను నరుకుతామనడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే వారు కూడా భయపడటం చూస్తుంటే నియోజకవర్గంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత చరిత్రను విస్మరించి పదవీ అహంకారంతో వ్యవహరిస్తే, ఉద్యమాల గడ్డ అయిన గోదావరిఖని ప్రజలు రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. అక్రమ ఫోన్ కాల్స్, బెదిరింపులతో ప్రజల గొంతు నొక్కలేరని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు.

# ధైర్యమే చిరునామా!!






గుంట భూమి లేకపోయినా చింత వద్దురా
గుండె నిండా ధైర్యం ఉంటే చాలురా
చేతిలో పైసలు కరిగిపోయినా బెంగ వద్దురా
రిస్క్ తీసుకునే తెలివి తోడుంటే చాలురా!!
ఉద్యోగమో, వ్యాపారమో ఏదైనా కానీ
ఏదో ఒకటి మొదలుపెట్టి అడుగేయాలి
చెమట చుక్క కార్చి పని చేయాలి
కష్టమే నీకు తొలి పెట్టుబడి కావాలి!!
విజయం అనేది గమ్యం మాత్రమే కాదు
నడిచే ప్రతి అడుగూ విజయమే నేస్తం
ఓటమి వచ్చి తలుపు తట్టినా భయపడకు
ఆ ఓటమినే మెట్టుగా మార్చుకో!!
నిన్నటి కన్నీరు నేటి బలం కావాలి
నేటి శ్రమ రేపటి కీర్తి కావాలి
లోకం నిన్ను గుర్తించేది నీ హోదాతో కాదు
నువ్వు చేసే మంచి పనితోనే సుమా!!
పేరు వెనుక పరుగెత్తకు మిత్రమా
నీ పని వెనుక పేరు పరుగెత్తి వస్తుంది
నీ కలలు నిజం చేసే దారిలో అలసిపోకు
నీవు చేసే పనే నీ ఇంటిపేరుగా మారుతుంది!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# మినరల్ వాటర్ మాయాజాలం!!

**● క్యాన్ నిండా నీరు.. ఒళ్లంతా రోగం ● మోకాళ్ల నొప్పుల 'ముప్పు'.. ఆసుపత్రుల బాటలో జనం ● శుద్ధి పేరిట అమ్ముతున్నది నీళ్లా? లేక రోగాలా? ● నాణ్యతకు తిలోదకాలు.. లాభాలకే ప్రాధాన్యాలు ● లైసెన్స్ లేని లూటీ...అపరిశుభ్రత మరిచిన పాటి**




పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)ప్రస్తుతం ప్రతి గల్లీలోనూ పుట్టగొడుగుల్లా వెలుస్తున్న 'మినరల్ వాటర్' ప్లాంట్ల వెనుక దాగున్న చేదు నిజాన్ని, సామాన్యుడి ఆరోగ్యంతో జరుగుతున్న చెలగాటాన్ని ప్రతిబింబించే వార్తా కథనం.

**శుద్ధి నీరు పేరిట ప్రాణాలతో చెలగాటం** నీరు.. ప్రాణాధారం. కానీ నేడు అదే నీరు మధ్యతరగతి మనిషి పాలిట శాపంగా మారుతోంది. చల్లటి క్యాన్ కనిపిస్తే చాలు, అది ఆరోగ్యానికి మేలు చేస్తుందని నమ్ముతున్న జనం నట్టేట మునుగుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు ప్రజల ప్రాణాలతో 'నీళ్ల వ్యాపారం' చేస్తున్నాయి.

**మినరల్స్ లేవు.. విటమిన్లు అసలే లేవు** 'మినరల్ వాటర్' అని గొప్పగా చెప్పుకునే ఈ ప్లాంట్లలో అసలు మినరల్స్ (ఖనిజాలు) ఎక్కడున్నాయని ప్రశ్నిస్తే సమాధానం ఇచ్చే నాథుడే లేడు. నీటిని శుద్ధి చేసే క్రమంలో శరీరానికి అవసరమైన క్యాల్షియం, మెగ్నీషియం వంటి మూలకాలను కూడా తొలగించి, కేవలం 'డెడ్ వాటర్'ను క్యాన్లలో నింపుతున్నారు.నీటిలో ఉండాల్సిన పిహెచ్ స్థాయి (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) ఎంత? అందులో మోతాదుకు మించి ఫ్లోరైడ్ ఉందా? లేదా? అనే పట్టింపు సదరు యజమానులకు అస్సలు లేదు. కేవలం నీరు తెల్లగా కనిపిస్తే చాలు, అది 'మినరల్ వాటర్' అని ముద్ర వేసి విక్రయిస్తున్నారు.

**మోకాళ్ల నొప్పుల 'ముప్పు'.. ఆసుపత్రుల బాటలో జనం** ఈ శుద్ధి చేసిన నీటిని తాగడం వల్ల శరీరానికి అందాల్సిన ఖనిజ లవణాలు అందక, చిన్న వయసులోనే ప్రజలు కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పుల బారిన పడుతున్నారు. ఎముకలు బలహీనపడి, నడవలేని స్థితిలో ఆసుపత్రుల బాట పడుతున్నారు. శుభ్రంగా ఉంటుందని ప్లాంటు నీళ్లు తాగాం.. ఇప్పుడు అడుగు తీసి అడుగు వేయలేకపోతున్నాం" అంటూ రోగులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. కాసుల వేటలో వ్యాపారులు** సంబంధిత శాఖ అధికారులు ఏనాడూ ఈ ప్లాంట్ల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నాణ్యత తనిఖీలు శూన్యం. అసలు ఆ నీటిలో బ్యాక్టీరియా ఉందా? ఫిల్టర్లు ఎప్పుడు మార్చారు? అనే విషయాలను పర్యవేక్షించే నాథుడే కరువయ్యారు. అపరిశుభ్ర వాతావరణం. తుప్పు పట్టిన పైపులు, అపరిశుభ్రమైన క్యాన్ల మధ్యే నీటిని నింపుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక గల 'అంతర్యం' ఏమిటో సామాన్యుడికి అర్థం కావడం లేదు.

**నిమ్మకు నీరెత్తినట్లు యంత్రాంగం** ఒకపక్క సామాన్యుడు తన సంపాదనలో సగభాగం ఆసుపత్రుల పాలు చేస్తుంటే, ప్రభుత్వం, యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రాణాలు పోయాక స్పందించడం కంటే, ఇప్పుడైనా కళ్లు తెరిచి ఈ అక్రమ వాటర్ ప్లాంట్లపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

**చర్యలు ఎంతో అవసరం** డబ్బులిచ్చి రోగాలను కొనుక్కోవాల్సిన దుస్థితి నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత పాలకుల మీద ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటించని ప్లాంట్లను సీజ్ చేయడంతో పాటు, ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలి. లేదంటే రేపటి తరం 'కీళ్ల నొప్పుల'తో కునారిల్లిపోయే ప్రమాదం పొంచి ఉంది. అలాగే అసిడిటీ, జీర్ణకోశ వ్యాధులు చుట్టుముట్టడమే కాకుండా, అపరిశుభ్ర ఫిల్టర్ల వల్ల టైఫాయిడ్, కలరా వంటి ప్రమాదకరమైన నీటి ద్వారా ప్రబలే వ్యాధులు ప్రజలను ఆసుపత్రుల పాలు చేస్తున్నాయి. ఇది నూటికి నూరు శాతం వాస్తవ పరిణామాలు. అంతిమంగా, శుద్ధి చేసిన నీరని నమ్మి తాగే సామాన్యుడు చికిత్స కోసం తన జీవితకాల సంపాదనను ఆసుపత్రులకే ధారపోయాల్సి రావడం అత్యంత విషాదకరం.

ఇకనైనా మేల్కొనండి..!!

# యువత కోసం విద్యా కానుక!!

**● త్వరలోనే 'అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్' ఏర్పాటు ● సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడు అంబేడ్కర్ ● వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు.. పేదల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● మంత్రి శ్రీధర్ బాబు**





పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. గోదావరిఖని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అంబేడ్కర్ దేశాన్ని సమానత్వం, న్యాయం మార్గంలో నడిపించిన మహానుభావుడని కొనియాడారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు యువతకు పోటీ పరీక్షల కోసం ఉపయోగపడేలా అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను త్వరలో నిర్మిస్తామని, అలాగే అంబేడ్కర్ పార్కును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ వాడల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారికి ప్రభుత్వం నుండి వడ్డీ రహిత సహాయం అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహాలు నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. త్వరలోనే అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని కూడా చేపడతామని మంత్రి వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలని, విద్యావంతుడవ్వాలని అంబేడ్కర్ ఆకాంక్షించారని, మహిళా సాధికారతకు ఆయన పెద్దపీట వేశారని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేడ్కర్ చూపిన మార్గంలో పౌరులందరూ నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, ఆర్జీ–1 జీఎం లలిత్ కుమార్, నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ సేవలు మరువలేనివి -ఎండి.ఇబ్రహీం.



**కూకట్ పల్లి,ఏప్రిల్14(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగుల మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి ఇబ్రహీం.ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ సేవలు మరువలేని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు కమిటీ అధ్యక్షులు నాగుల మల్లేష్ వైస్ ప్రెసిడెంట్ సాయిరాం,రాజేందర్ కుమార్ ఆలకుంట్ల చిన్నస్వామి,శివ, సందీప్,వెంకట్, సాయి కిరణ్, వికాస్,నాగరాజు,వినోద్,రాజు, ప్రసాద్,ప్రభాకర్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకులు మరియు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.
**జవహర్ నగర్, ఏప్రిల్ 14:(వార్తా ప్రభ)**

# సీనియర్ సిటిజెన్ వెంకటేశం ను ఘన సన్మానం



**మల్కాజిగిరి :ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హను మాన్ పేట సామాజిక భవనం లో సీనియర్ సిటిజెన్ వెంకటేశం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రభు దయాకర్, నూర్ అహ్మద్, ఏ. వీరా స్వామి, జి. ఎన్ రావు, రమణ, రవికుమార్, శ్రీనివాస్, వెంకట రమణ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## అభివృద్ధికి వారధిగా.. ప్రజా సేవలో ముందుంటాం!!

**● ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే లక్ష్యం ● ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, లైటింగ్ ఏర్పాటు చేస్తున్నాం ● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండంలో అభివృద్ధి విప్లవానికి నాంది పలుకుతూ, పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి ఆడబిడ్డల కళ్ళలో వెలుగులు నింపారు. ప్రజా ప్రభుత్వ సారథి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ప్రతి గల్లీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నియోజకవర్గం పరిధిలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో తలా రెండు కోట్లతో అత్యాధునిక మహిళా భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, అలాగే 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ స్థాపన ద్వారా నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టే క్రమంలో సింగరేణి నిధులతో క్వార్టర్ల రూపురేఖలు మారుస్తున్నామని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సాగుతున్న ఈ అభివృద్ధి యజ్ఞంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిస్తూ, అండగా నిలిచే ప్రతి ఒక్కరికీ తానే వారధిగా ఉంటానని భరోసానిచ్చారు.

## విజనరీ మహనీయుడు అంబేద్కర్!!

**సమానత్వం, సోదరభావం కోసం నిరంతరం కృషి చేయాలి**
**సీపీ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి )రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన అసమాన కృషిని ఎన్నటికీ మరవలేమని, ఆయనను ఒక గొప్ప దార్శనికుడిగా కొనియాడారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి గొప్ప విలువలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. రామ చంద్ర రావు**



**మల్కాజిగిరి :ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రాజ్యాంగ శిల్పి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి పర్వదినం సందర్భంగా మల్కాజిగిరిలోని ఆనంద్ బాగ్‌లో గల వారి విగ్రహానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. రామ చంద్ర రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే ఉన్నత విలువల పునాదులపై ఒక బలమైన, న్యాయబద్ధమైన నవ భారత నిర్మాణానికి బాబాసాహెబ్ స్పష్టమైన రూపాన్నిచ్చారన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న కడగొట్టు వ్యక్తికి సైతం హక్కులు, ఆత్మగౌరవం, సమాన అవకాశాలు దక్కాలనే ఉదాత్త లక్ష్యంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్కే శ్రీను, లవ కుమార్, శ్రీనివాస్ ముదిరాజ్, వాసంశెట్టి శ్రీనివాస్, ప వికే మహేష్, కార్పొరేటర్ శ్రవణ్, రాజ్యలక్ష్మి,, ప్రసన్న, బక్క నాగరాజు, బాలచందర్, ప్రభు గుప్త, లక్ష్మణ్, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, శ్రీకాంత్, ఇతర డివిజన్ నాయకులు, సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు,ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఎల్ నినో ముప్పు...నేరుగా ఇంటికీ ఒంటికీ !

ఎల్ నివో అన్నది టెక్నికల్ వర్డ్ గా భావించి చాలా మంది దాని వల్ల ఏమి జరుగుతుంది అనుకోవచ్చు. కానీ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఎల్ నినో అందులో భాగం అయిన ప్రతీ కుటుంబాన్ని వారి ఇంటినీ ఒంటినీ తీవ్రంగా ప్రభావం చేస్తుందని గుర్తించకపోతే ఇబ్బందులే అని అంటున్నారు మేధావులు. ఎల్ నినో ప్రమాదం ప్రకృతికి అయినపుడు అందులో మనిషికి కూడా ఉంటుందని అంటున్నారు.ఎల్ నినో వల్ల సాధారణ వేడి కాస్తా అధికం అవుతుంది. దీంతో ఉన్న ఉదుటన ఉష్ణోగ్రతలు నాలుగైదు రెట్లు పెరుగుతాయి. ఎటు చూసినా హీటెడ్ కండిషన్ ఉంటుంది దాంతో అది మనిషి పాణాలను చాలా సైలెంట్ గా హరించే ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవి వేడి వేరు ఎల్ నినో ప్రభావం తో సంభవించే వేడి వేరు అన్నది మొదటిగా ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆరోగ్య రంగ నిపుణులు సూచిస్తున్నారుప్రతీ వేసవి కాలంలో మే నెల చాలా తీవ్రంగా ఎండలు ఉంటాయి. అపుడే రోళ్ళు బద్ధలు కొట్టే రోహిణీ కార్తెలు కూడా మొదలవుతాయి. అయితే ఇదంతా వేసవిలో జరిగే తంతు కాబట్టి ఎంతో కొంత తట్టుకోవచ్చు. కానీ ఎల్ నినో అలా కాదని హెచ్చరిస్తున్నారు. వాతావరణంలో పెను మార్పులు వస్తాయని అంటున్నారు. దాంతో ఈసారి వేసవి తీవ్రంగా ఉండవచ్చు అని సూచిస్తున్నారు. పర్యవసానాలు కూడా ఇంకా దారుణంగా ఉంటాయని అంటున్నారు.ఎల్ నినో ద్వారా సముద్రంలో నీరు ఒక్కసారిగా వేడెక్కిపోతుంది. అలా పసిఫిక్ మహాసముద్రం లోని నీరు అసాధారణంగా ఉష్ణోగ్రతలతో పొగలు కక్కుతుంది. అది ఏకంగా . దాంతో ప్రపంచవ్యాప్తంగా గాలి ప్రవాహాన్ని మార్చేస్తుంది. ఇక మామూలు వేసవి అయితే వేసవిలో వర్షాలు కురుస్తాయి. కానీ ఈసారి అలా ఉండదు. ఎల్ నినో ప్రభావంతో వానలు బాగా లేట్ కావచ్చు, తక్కువ పడవచ్చు. అసలు కురిసే వీలు లేకపోవచ్చు. దీనికి కారణం మే నెలలో పడాల్సిన వానలను తెచ్చేది దక్షిణ పశ్చిమ మాన్సూన్ అని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అవి ఈసారి పడాల్సిన సమయంలో పడకపోతే ఎండలు మండించేస్తాయని అంటున్నారు.ఈ భీకరమైన ఎండల నుంచి రక్షించుకునేందుకు ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నిప్పులు చిమ్మే వేడిమి వల్ల ఆరోగ్యంగా ఉన్న వారు సైతం ఒక్కోసారి ప్రమాదంలో పడతారు అని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నరు. దాంతో ప్రతీ ఒక్కరూ కొన్ని సూచనలు పాటించాల్సి ఉంటుంది. సాధారణంగా దాహం వేస్తేనే ఎవరైనా నీళ్ళు తాగుతారు. కానీ అంతవరకూ వేచి ఉండకుండా శరీరానికి తగిన మేరకు నీరు తాగాల్సిందే అని అంటున్నారు. ఒక విధంగా ఎల్ నినో ప్రభావం నుంచి తప్పించుకునేందుకు ప్రతీ గంటకూ ఒకసరి నీరు తాగాలని అంటున్నారు. ముఖ్యంగా పిల్లలు వృద్ధులు నీరు ఎక్కువగా తాగాలని కోరుతున్నారు.ఇక బయటకు వెళ్ళే పనులను ఉదయం పది లోపు సాయంత్రం నాలుగు తరువాత చేసుకోవాలి. ఎందుకంటే మిట్ట మధ్యాహ్నం ఎండలో వెళ్తే అధిక ఎండలతో అనారోగ్యం సంభవిస్తుందని అంటున్నారు. నలుపు రంగు దుస్తులు ధరించరాదని, ఆ స్థానంలో తెలుగు లేదా లేత రంగు దుస్తులు ధరిస్తే ఎండ నుంచి ఉపశమనం లభిస్తుంది అని అంటున్నారు. ఇక ఎండ దెబ్బ లక్షణాలను తెలుసుకోవాలి. ఒక్కసారిగా తీవ్రమైన తలనొప్పి సంభవించినా తల తిరగడం స్టార్ట్ అయినా వాంతులు వంటి వాటితో పాటు చమట అన్నది రాకపోతే కనుక కచ్చితంగా జాగ్రత్త పడాలి. నీడలోకి సదరు వ్యక్తిని తీసుకుని వెళ్ళి తడి గుడ్డతో శరీరాన్ని తుడిచి ఆ వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు కోరుతున్నారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ మహానగర్ ఆధ్వర్యంలో శ్రీ తుమ్మలపల్లి కళాక్షేత్రం దగ్గర డా" బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ అఖిల భారత సంయుక్త ప్రధాన కార్యదర్శి స్థానుమాలయన్ జీ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, భారత రాజ్యాంగం రూపకల్పనలో ప్రముఖపాత్ర వహించి భారతీయుల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించటమే కాకుండా,విదేశీ మతాలు ఈ దేశ సంస్కృతికి చాలా ప్రమాదమని ఈ దేశప్రజలకు చాటి చెప్పిన మహా మనిషి అని, వారి ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ప్రాంత కార్యదర్శి సుబ్బరాజు,వి హెచ్ పి ప్రాంత కోశాధికారి దుర్గాప్రసాద్ రాజు,ప్రాంత బజరంగ్ దల్ అధ్యక్షులు రాజశేఖర్ , విజయవాడ వి హెచ్ పి ప్రధానకార్యదర్శి పొట్టి శ్రీహరి ,సహ కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాస్,గంగారామ్, దుర్గేష్, హరికిషన్, విశ్వనాథ్,సీతారామరాజు ,లక్ష్మణాచార్యులు, కిషోర్,కాళీ, బజరంగ్ దల్ కార్యకర్తలు శ్రీకాంత్,దేవ,దినేష్ మరియు మహిళా మాతృశక్తి, దుర్గావాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు......



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 14( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారము అంబేద్కర్ జయంతి వేడుకలు హెచ్ఎం నక్కా బాబురావు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు..మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను మరిచిపోలేమని అన్నారు. వివిధ వ్యవస్థల పనితీరును నియంత్రణను, ముందుగానే అంచనా వేసి పౌర హక్కులు విధులు బాధ్యతలు రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ ప్రపంచ మేధావి అని తెలిపారు. పాఠశాల చుట్టుపక్కల వారిని కూడా పిలిచి కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేయటం విశేషం. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ ,స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ఘనంగా బాబాసాహెబ్ జయంతి-అంబేద్కర్ చిత్రపటానికి వెలంపల్లి శ్రీనివాసరావు పూలమాలలు

**● రాష్ట్రంలో నడుస్తోంది 'రెడ్ బుక్' రాజ్యాంగం: కూటమి ప్రభుత్వంపై వెలంపల్లి నిప్పులు.● అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కిన కూటమి.. వెలంపల్లి శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు ● రౌడీ పాలన రాజ్యాంగ పాలన: కూటమి వైఖరిని ఎండగట్టిన మాజీ మంత్రి వెలంపల్లి. ● జగనన్నతోనే అంబేద్కర్ ఆశయాల సాధన సాధ్యం: ● కులమతాలకు అతీతంగా పాలన.. అంబేద్కర్ మాట - జగన్ బాట : మాజీ మంత్రి వెలంపల్లి.**





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక బ్రాహ్మణ వీధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొలిమెట్ల శరత్, పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంపల నవీన్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా వెలుగుతున్నాయంటే దానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే ప్రధాన కారణమని కొనియాడారు. దేశంలోనూ, ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో పరిపాలన, అభివృద్ధి ఆయన ముందుచూపు వల్లే సాధ్యమయ్యాయని తెలిపారు. అంబేద్కర్ గారి ఆశయాలను నిజం చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిదేనని, కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని ఆయన స్పష్టం చేశారు.అదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, లోకేష్ 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన, గూండాగిరి, భూ దందాలు పెరిగిపోయాయని, ప్రజలను ఇబ్బంది పెట్టడమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం సాగుతోందని మండిపడ్డారు. ఈ అరాచక పాలనను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలు కొనసాగాలన్నా, రాజ్యాంగం స్ఫూర్తితో పరిపాలన సాగాలన్నా అది మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమని వెలంపల్లి శ్రీనివాసరావు పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనే టిడిపి లక్ష్యం


**● విజయవాడ ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా బాబాసాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి ● పే బ్యాక్ టు సొసైటీ' నినాదమే స్ఫూర్తిగా ఎంపీ కేశినేని చిన్ని కార్యాచరణ ● ప్రభుత్వం ఆచరిస్తున్న మహిళా సాధికారత, పీ-4 విధానంతోనే సామాజిక మార్పు ● అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి వేడుకలు విజయవాడ పార్లమెంటు కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో వైభవంగా జరిగాయి . విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకులు తూమాటి ప్రేమ్‌నాథ్, బొప్పన భవకుమార్, పరిశపోగు రాజేష్, టిడిపి రాష్ట్ర నాయకులు కొట్టేటి హనుమంతరావు, మాదిగాని గురునాథం, చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, జాస్తి సాంబశివరావు, టిడిపి ఎస్సీ సెల్ విజయవాడ అర్బన్ మాజీ అధ్యక్షుడు జీవి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ.....అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అన్నారు. అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎంపీ కేశినేని చిన్ని సమాజ సేవలో ముందుంటున్నారని నేతలు కొనియాడారు . మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయంగా కేశినేని ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను, శిక్షణా కార్యక్రమాలను ఎంపీ చిన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. కేవలం రాజ్యాంగ రూపకల్పన మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి వ్యక్తి వరకు గౌరవంగా బ్రతికేలా హక్కులు, బాధ్యతలను అంబేద్కర్ కల్పించారని గుర్తుచేశారు . ఆయన ఆశయాలకు అనుగుణంగానే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిందని, ప్రతి పేదవాడికి 'గూడు-గుడ్డ-నీడ' కల్పించడమే లక్ష్యంగా స్వర్గీయ ఎన్టీఆర్ కృషి చేశారని పేర్కొన్నారు .నాడు అంబేద్కర్ మహిళా హక్కులు, ఆస్తి హక్కుల కోసం పోరాడితే, వాటిని ఆచరణలో పెట్టి మహిళలను రాజకీయ రంగంలోకి తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని నేతలు వివరించారు . ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అదే బాటలో పయనిస్తూ 'పీ-4' విధానం ద్వారా పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు . ముఖ్యంగా విజయవాడ పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ నియోజకవర్గాల్లో వందలాది మంది డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇప్పిస్తూ, వారిని చిరు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు క్వాంటం వ్యాలీ వంటి వినూత్న ప్రాజెక్టులను తీసుకురావడం అంబేద్కర్ ఆశయాలకు ఇస్తున్న గొప్ప నివాళి అని నేతలు అభిప్రాయపడ్డారు . ఏప్రిల్ మాసం జ్యోతిరావు పూలే, బాబూ జగజీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహానుభావుల జయంతి మాసం కావడం విశేషమని, వారి అడుగుజాడల్లో నడవడమే తమ లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు నరసింహ చౌదరి, మాజీ కార్పొరేటర్ కాకుమల్లిఖార్జున యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కరీముల్లా, రాష్ట్ర నాయకులు ఇర్ఫాన్, అబీద్ హుస్సేన్ , బీసీ సెల్ నాయకులు పట్నాల హరిబాబు, నాయకులు కోనేరు కిషోర్, సోలంకి రాజు, రాజేష్, కె.జీవన్, తూర్పు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన ఎస్సీ సెల్ నాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**● పలు ప్రాంతాల్లోలి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.?పాత రాజరాజేశ్వరిపేటలో 56వ డివిజన్‌లో జై భీమ్ మాల మహానాడు సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వెలంపల్లి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులార్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన హక్కులు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయని కొనియాడారు.?నాలుగు స్తంభాల సెంటర్లో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నివాళు లర్పించిన అనంతరం, వేసవి దృష్ట్యా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.?చిట్టినగర్ లో (గండమాల అచ్చమ్మ వీధి): టెనర్ పేట మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులార్పించి వెలంపల్లి చేతుల మీదుగా పేద మహిళలకు చీరల పంపిణీ జరిగింది.?టేనర్ పేట ఒ ట్రైలర్ పేట: టి ఎమ్ హెచ్ ఎస్ స్కూల్ వద్ద మాల చైతన్య సేవా సంఘం మరియు ట్రైలర్ పేట వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కృష్ణా మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో అంబెడ్కర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భముగా విజయవాడ చిట్టినగర్ లోని మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో, భారత రాజ్యంగ రూప శిల్పి, బహుముఖ ప్రజ్ఞావంతులు, మాజీ కేంద్ర న్యాయ శాఖా మాత్యులు, ప్రముఖ సంస్కరణ వాది, భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన చలసాని ఆంజనేయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఛైర్మన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిర్దేశించిన దిశ దశ ఎంతో స్ఫూర్తిదాయకమని వాటి సాధనకు ఎల్లప్పుడూ మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పన లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు చేసిన కృషి ఎనలేనిదని, ఆయన స్ఫూర్తి తో మనమందరము పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి అధికారులు , సమితి రిటైర్డ్ ఉద్యోగి జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ రాజ్యాంగం రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు







**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అదనపు కమిషనర్లు డాక్టర్ డి చంద్రశేఖర్, ఏ రవీంద్రరావు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రూపకర్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యతపై ఆయన చూపిన దారి ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ గారి ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. స్ఫూర్తితో సమాన హక్కులు, సమాన అవకాశాలు అందరికీ కల్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, బోధించు, సమీకరించు, మాట్లాడు అని త్రిశక్తులతో ప్రజలు ముందుగా విద్యావంతులై, విజ్ఞానవంతులైతే సమాజంలో దోపిడీని అర్థం చేసుకుంటారని, ప్రజల్లో చైతన్యం నింపారని అన్నారు. భారతదేశంలోని మహిళలకు, సమాజంలోని అసమానత్వం తొలగించేందుకు ప్రత్యేక సంస్కరణలను తీసుకొచ్చారని, అటువంటి మేధావిని జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం. విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబెడ్కర్ కి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక నాలుగు స్తంభాల సెంటర్ నందు గల అంబేద్కర్ గారి విగ్రహానికి అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజమాలను వేసి కేక్ కటింగ్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు చిన్నారులకు స్వీట్స్ పళ్ళు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు చెక్క పితా కుమార్ , ఎల్ లాజర్ , ఎద్దు సురేష్ , జక్కి రమేష్ , వనం బత్తిన ప్రవీణ్ , కోటేశ్వరరావు , కే ఏసుబాబు , మరియు అసోసియేషన్ కమిటీ సభ్యులు అంబేద్కర్ గారి అభిమానులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## 42వ డివిజన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కి ఘనంగా నివాళులు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలోని 42వ డివిజన్‌లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ కమిటీ మరియు మువ్వా విజయ శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యేదుపాటి రామయ్య మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సమానత్వ సాధనే లక్ష్యంగా అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి పచ్చావ మల్లికార్జున, మరియు నాయకులు మేరీ, కేశన రమేష్, అలీ, నజీబ్, వెంకట్రావు, రమేష్ పాల్గొన్నారు. అలాగే ఎస్సీ సెల్ నాయకులు రామారావు, బుజ్జి, జోసెఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హసనాపురం లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**అనుమసముద్రం పేట ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలోని హసనాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ పేట మండల ప్రధాన కార్యదర్శి గోవిందుల వాసు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనుమసముద్రం పేట మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నీలం వీరబ్రహ్మం జిల్లా కమిటీ నాయకులు కల్లూరు చెంచు రెడ్డి కప్పిరపు వెంకటేశ్వర్లు బిజెపి నాయకులు బండి శ్రీనివాసులు ఎలిబోయిన శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**గన్నవరం,ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 136వ జయంతిని పురస్కరించుకుని గన్నవరం దళితవాడలోని అంబేద్కర్ పార్కులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యమ్.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి విక్టర్ బాబు, గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వారు అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం మరియు సామాజిక న్యాయం స్థాపన కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా దేవరపల్లి విక్టర్ బాబు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. అణగారిన వర్గాలకు



హక్కులు సాధించడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ స్థాపకుడు మరియు ప్రస్తుత అధ్యక్షుడు బి.సి నాయకులు చిప్పాడా చంద్రశేఖర్ మాట్లాడుతూ, కులవివక్ష మరియు అంటరానితనాన్ని నిర్మూలించడానికి అంబేద్కర్ చేసిన పోరాటం అపారమని చెప్పారు. అలాగే ఎస్.సి, ఎస్.టి, బి.సి మరియు మైనారిటీ వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.యస్ నాయకులు అగ్నిపర్తి అంబేద్కర్ , స్థానిక నాయకులు రూపు కుమార్, లాం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక నాయకులు, మేధావులు మరియు దళితవాడ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై "జై భీమ్" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు

## కొండపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా మొహమ్మద్ మెహబూబ్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా మొహమ్మద్ మెహబూబ్ నియామకం అయ్యారు. మెహబూబ్ విద్యావంతుడిగా, యువకుడిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ... సేవలందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించారు .ఈ సందర్భంగా మెహబూబ్ తమ కుటుంబం పార్టీ కోసం సేవలందించామని... తాను కూడా భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. తనకు ఈ పదవి లభించటానికి కారణమైన స్థానిక నాయకులకు, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. కొండపల్లిలో యువతలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):**స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలో భీమరాజు గట్టు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబయి ఎల్ఫిన్ స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి భారతీయుడిగా కీర్తి గడించారు. భారత రాజ్యాంగ పితామహుడు. భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్ గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్గా, ప్రొఫెసర్గా డా భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## "జీడిమెట్ల రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తి మృతి



**జీడిమెట్ల, ఏప్రిల్ 14 (వార్తాప్రభ)** : జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం స్థానిక జయరాజు స్టీల్ కంపెనీ సమీపంలో ఒక పురుషుడు మృతి చెంది ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించారు. మృతుని వయస్సు సుమారు 45 నుండి 50 ఏళ్ల మధ్య ఉంటుందని, అతను భిక్షాటన చేస్తూ జీవించే వ్యక్తిగా ప్రాథమికంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో వివరాలు సేకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై జీడిమెట్ల పోలీసులు కేసు (జతీ.చీశీ. 340/2026, ఖ/o 194 దీచీూ) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుని ఆనవాళ్లు తెలిసిన వారు లేదా బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే జీడిమెట్ల పోలీసులను సంప్రదించాలని కోరారు.

## భారత ప్రజాస్వామ్యానికి అంబేద్కర్ రాజ్యాంగమే బలమైన పునాది అండ్రాజు శ్రీనివాసరావు



**కలిదిండి, ఏప్రిల్ 14 (వార్తా ప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే బలమైన పునాది అని అన్నారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, మహిళా సాధికారత కోసం అంబేద్కర్ విశేష కృషి చేశారని కొనియాడారు. "చదువుకోండి, సంఘటితం కండి , పోరాడండి" అనే అంబేద్కర్ పిలుపు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలైన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతత్వాన్ని ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధన కోసం అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు బళ్లా రాజు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. మహిళా విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, మహిళలకు సమాన అవకాశాల కోసం ఆయన చేసిన కృషి విశేషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, అండ్రాజు దుర్గారావు, కొపనాతి శంకర్, చాబత్తుల భక్తి నాదం, గరికముక్కల అమ్మిరాజు, మందపాటి పెంటయ్య, సిరింగి నాగబాబు, సిరింగి జల్సా రాయుడు, చాబత్తుల బెనర్జీ, నేలపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారత పౌరుడు ఎదిగేందుకు శ్రమించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్


### అంబేద్కర్ ఆశయాలను సాధిస్తున్న కూటమి ప్రభుత్వం మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):**భారత సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి, విశ్వనరుడుగా భారత పౌరుడు ఎదిగేందుకు దోహదం చేసేలా రాజ్యాంగాన్ని నిర్మించిన ప్రపంచ మేధావి, మహోన్నత నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన ఉందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని ఈలప్రోలు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణప్రసాదు మాట్లాడుతూ 'కుల పునాదుల మీద దేనినీ సాధించలేం...ఒక జాతిని...నీతిని నిర్మించలేం.' 'పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.' అని లోకానికి చాటిచెప్పిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అపరమేధావి, గొప్ప మానవతావాది, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞశాలి, దీనజనోద్ధారకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బానిసత్వం, అంటరానితనం, అస్పృశ్యతల నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన యోధులు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వ్యక్తి కాదు ఒక మహాశక్తి : మంత్రి ఆనం


### ఆత్మకూరులో మంత్రి ఆనం ఆధ్వర్యంలో అట్టహాసంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆత్మకూరు ఏప్రిల్ 14 (వార్తాప్రభ)** ఆత్మకూరు మున్సిపల్ బస్టాండు సమీపంలో ఎస్సి ఎస్టి సంఘాల నాయకులు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూలమాలలు వేసి వినమ్రతతో నివాళు లర్పించారు. మన దేశానికి దిక్సూచి అంబేద్కర్ రచించిన మహోన్నతమైన గ్రంథం భారత రాజ్యాంగం అని తెలియజేశారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో నేను రాజకీయాల్లో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు. మన దేశంలో మహోన్నత ఆశయాల గల దైవాంశ సంభూతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గుర్తు చేశారు. భవిష్యత్ తరాలకు కూడా అంబేద్కర్ స్ఫూర్తి తెలియజేయాలి. ఆయన అడుగుజాడల్లో మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి పిలుపునిచ్చారుకూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తోంది. అమరావతిలో 125 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతివనాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆత్మకూరులో మున్సిపాలిటీలో అంబేద్కర్ పేరుతో పార్కును అభివృద్ధి చేస్తాం తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి మండపాన్ని నిర్మిస్తాం వెల్లడించారు. ఆత్మకూరులో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి స్థలాన్ని సేకరించి భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో అందరూ కలిసి పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

## కమనీయం సంగమేశ్వరుని కళ్యాణం






**సంగం ఏప్రిల్ 14(వార్తాప్రభ ప్రతినిధి)** సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన కామాక్షి సమేత సంగమేశ్వరస్వామి కళ్యాణం కమనీయంగా సాగింది. గత 10 రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవదేవేరులు వివిధ రకాల అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అయితే మంగళవారం కళ్యాణం సందర్భంగా కామాక్షితాయి సంగమేశ్వరస్వామిలను వధూవరులుగా అలంకరించి కళ్యాణ మండపంలో ఆశీనులను చేశారు. భారీ గజమాలలతో సుందరంగా అలంకరించారు. అనంతరం వేద పండితులు వేద మంత్రోచ్చారణలు భాజా భజంత్రీలు వేలాది మంది భక్తుల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. భక్తులు ఈ కళ్యాణ వేడుకల్లో అత్యంత భక్తిశ్రద్దలతో పాల్గొన్నారు. అనంతరం భక్తులు కళ్యాణ దంపతులకు చదివింపులు సైతం అందచేశారు. సంగమేశ్వరుని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జీ సంగం లోని సంగమేశ్వర స్వామిని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జీ గాయత్రి దంపతులు స్వామిని దర్శించుకున్నారు. జడ్జీ దంపతులకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జీ దంపతులకు వేదాశీర్వచనం అందచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.


## ప్రపంచ మేధావి అంబేద్కర్ గారు

ప్రపంచ మేటి మేధావి
అతడే బడుగులకు భావి
ఘన రాజ్యాంగ నిర్మాత
అంబేద్కర్ మహా నేత
అపారమైన జ్ఞానము
అంబేద్కర్ గారి సొంతము
"భారతరత్న" గ్రహీత
ఇది జగమెరిగిన సత్యము
ఆత్మాభిమానమెక్కువ
బడుగులంటే మక్కువ
అంబేద్కర్ మహాశయుడు
జ్ఞానంలో అసమానుడు
బలహీన వర్గాలకు
ఆపద్బాంధవుడతడు
వారి జీవితాల్లోను
దీపమే అంబేద్కరుడు
జన్మదిన శుభాకాంక్షలు
అభినందన మాలికలు




డా.అంబేద్కర్ గారికి
అపార జ్ఞాన మూర్తికి
**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## ఇంటర్ పరీక్షలో తప్పాడని మనస్థాపం... యువకుడి అదృశ్యం.



**జవహర్ నగర్, ఏప్రిల్ 14: (వార్తా ప్రభ)** ఇంటర్మీడియట్ పరీక్షల్లో తప్పాడని మనస్థాపం చెందిన ఓ యువకుడు ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ లోని ముత్తుస్వామి కాలనీలో పాత్లావత్ గోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. గోపాల్ కుమారుడు శ్రీ చరణ్( 17) ఈసీఐఎల్ లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో శ్రీ చరణ్ మూడు సబ్జెక్టులు తప్పాడు. దీంతో మనస్థాపన చెందిన శ్రీ చరణ్ ఈనెల 12న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా॥ బి. ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ కృష్ణ కాంత్ పటేల్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా॥ బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ. పి. ఎస్. ఆదేశాల మేరకు డిప్యూటీ పోలీసు కమిషనర్ కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్. పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో డా॥ శ్రీ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ పోలీసు కమిషనర్ మాట్లాడుతూ.... డా॥ శ్రీ బి.ఆర్. అంబేద్కర్ గారు చేసిన ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక సంస్కరణలు, బడుగు, బలహీన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు ఎ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని డా॥ బి.ఆర్. అంబేద్కర్ కి ఘన నివాళి అర్పించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొడాలి వినోద్.



**ముదినేపల్లి ఏప్రిల్ 14 (వార్తా ప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కైకలూరు నియోజకవర్గం లోని పలు గ్రామాలలో టిడిపి నాయకులు కొడాలి వినోద్ అంబేద్కర్ విగ్రహాలకు ఆఆ గ్రామాలలోని అంబేద్కర్ యూత్ వారితో కలిసి ఘన నివాళులర్పించారు. ముదినేపల్లి మండలం చేవూరు గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కో-కన్వీనర్ కొడాలి వినోద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సమానత్వానికి ప్రతీకగా నిలిచిందని, ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పాతూరి నాని, ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి శివ, మాజీ సర్పంచ్ హరి బాబు, భూపతి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమని నాయకులు పిలుపునిచ్చారు.

## సమాన హక్కులు,సామాజిక న్యాయం సాధించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి ఏఎన్ బాబు.



**ముదినేపల్లి ఏప్రిల్ 14 (వార్తా ప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం విశ్వనాద్రిపాలెం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జనసేన నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకుడు ఏ ఎన్ బాబు మాట్లాడుతూడా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించి సమానత్వానికి పునాది వేశారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించే దిశగా అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సామాజిక న్యాయం సాధించడమే నిజమైన నివాళి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొని అంబేద్కర్కు ఘనంగా నివాళులు అర్పించారు. సమానత్వం,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్యం అంబేద్కర్ ఆలోచనలు నేటికీ ప్రాసంగికమే

## కంటి ఆపరేషన్ చేయించుకున్న వారిని పరామర్శించిన ఎం ఎన్ ఆర్



**రెడ్డిగూడెం ఏప్రిల్ 14,(వార్తాప్రభ ప్రతినిధి ):**ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెంలో ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మార్చి నెలలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ద్వారా అనేక మందికి వెలుగు నింపిన విషయం తెలిసిందే. శంకరా కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించబడ్డాయి. ఈ నేపథ్యంలో ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఈరోజు ఆపరేషన్ చేయించుకున్న వారిని స్వయంగా పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, అవసరమైన సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ నాగేశ్వరరెడ్డి పేదల పక్షపాతి, ప్రజా సేవకుడు, ప్రజల రక్షకుడిగా ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. ఆయన సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయనతోపాటు ఎం ఎన్ ఆర్ శ్రేయోభిలాషులు కూడా పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దాం- దేవ భూషణం.



**కూకట్ పల్లి,ఏప్రిల్ 14(వార్తాప్రభ):** అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక,సామాజిక, న్యాయ,రాజకీయ, రంగాలలో సమన్యాయం జరగాలని ఆకాంక్షించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధనకు ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దాం అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవ భూషణం అన్నారు.మంగళవారం వెంకటేశ్వర్ నగర్,హనుమాన్ నగర్ లలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవ భూషణం.ఈ కార్యక్రమం మాల మహానాడు నాయకులు నాగుల మల్లేష్,అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,టీ.నర్సింలు,ఎర్రన్న, మీసా రాజు,వీరేష్,శంకర్ సింగ్,పరమేష్ గౌడ్ రాములు,కాసిం యాదవ్, జోగారావు,రవి,శ్రీశైలం,మాల మహానాడు నాయకులు, హనుమాన్ నగర్ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు ఘన నివాళులు




**మల్కాజిగిరి ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి):** భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో ఏర్పాటు చేసిన వేడుకలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తో ఘనంగా నివారించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఇందిరా నెహ్రూ నగర్ మల్లికార్జున నగర్ జ్యోతి నగర్ న్యూ వెంకటేశ్వర్ నగర్ తదితర ప్రాంతాలలో మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు బద్ధం పరశురాం రెడ్డి మేకల రాము యాదవ్ జెఎసి వెంకన్న మాజీ కార్పొరేటర్ మురుగేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి,ఏప్రిల్ 14(వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని 248వ డివిజన్, వెంకటేశ్వర్ నగర్ ప్రగతి నగర్ బస్తీ దవాఖాన సమీపంలో మంగళవారం డాక్టర్ బాబా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగ శిల్పి,సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబా అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సమాజంలో సమానత్వం, విద్య మరియు హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి అపారమని నాయకులు పేర్కొన్నారు. "ఎడ్యుకేట్, అగిటేట్, ఆర్గనైజ్" అనే ఆయన సందేశం నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన దారి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొరటాల నరేష్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు పంతంగి బాలు యాదవ్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమార్, హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,రాములు,చిరు మర్తి రాజు,సాయిలు, భూపాల్ రెడ్డి,రాజిరెడ్డి,జి.ఎస్. శ్రీకాంత్ యాదవ్, మురళి,విజయ్, శివశంకర్,రజిని,అరుణ, శ్రీనివాస్ యాదవ్ ,రాజయ్య, నరేష్, అప్పారావు, మహేష్ కుమార్, వీరమల్లు రాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**కూకట్ పల్లి, ఎప్రిల్ 14(వార్తాప్రభ):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు హనుమాన్ నగర్ లో అరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆల్విన్ కాలనీ సర్కిల్ హనుమాన్ నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ అనగారిన వర్గాల విముక్తి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరవలేనిదని ఆయన ఆశయ సాధకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.నర్సింలు, ఎర్రన్న శంకర్ సింగ్,కాసిం,పరమేష్ గౌడ్, కోశాధికారి వీరేష్,రాములు,శ్రీను, జోగారావు,రవి,శ్రీశైలం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## జవహర్ నగర్ లో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు.

### నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు



**జవహర్ నగర్,ఏప్రిల్ 14:(వార్తా ప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జవహర్ నగర్ లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, భాజపా నాయకుడు పానుగంటి బాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. "చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే బాబాసాహెబ్ నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. జై భీమ్ నినాదాలతో జవహర్ నగర్ పరిసరాలు మారుమోగాయి

## సంగం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సంగం ఏప్రిల్ 14(వార్తాప్రభ ప్రతినిధి)** నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.టీడీపీ ఆధ్వర్యంలో సంగం తహశీల్దారు కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నాయకులు కాకు మధుసూధన్ యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సంగం తహశీల్దారు కార్యాలయ సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బహుజన సమాజ్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు టీ కృష్ణ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బుర్రా శేషాద్రి జెండాదిబ్బ నాయకులు కరేటి నారాయణమూర్తి పొంగులూరి చెన్నకృష్ణయ్య గోవర్ధన్ శ్రీనాథ్ శ్రీహరి సూర్య పెంచలయ్య చిన్న మస్తానయ్య దివానపు రజనీ ముత్యాల నరసింహులు వేణు గంగపట్న హరీష్ దారా పెంచలయ్య వాసు మస్తానయ్య గంధం శ్రీకాంత్ ఆనంద్ బాబు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.గురుకుల పాఠశాలలో సంగంలోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సుమతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.పాఠశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రిన్సిపల్ సుమతమ్మ టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి ఏఎస్ పేట మండల టీడీపీ అధ్యక్షులు రమేష్ నాయుడు టీడీపీ నాయకులు ఉక్కాల శ్రీనివాసులు తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు.సంగం తహశీల్దారు కార్యాలయంలో అంబేద్కర్ జయతి వేడుకలను నిర్వహించారు.తసశీల్దారు సోమ్లానాయక్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీడీఓ కార్యాలయం ఎంపీడీఓ షాలెట్ సిబ్బందినాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.జనసేన నాయకులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళుల ర్పించారు.సంగం పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంగం విద్యుత్ శాఖ కార్యాలయంలో లైన్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు లైన్ మెన్ జూనియర్ లైన్ మెన్ లు సిబ్బందితో కలసి నివాళులర్పించారు.దువ్వూరులో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.సంగం జడ్పీ హైస్కూల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14: (వార్తా ప్రభ ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం స్థానిక వించిపేట లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ నందు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఎస్ బేగ్ ఈ సందర్భంగా డా. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. బేగ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజం లో స్త్రీ శక్తిని బలోపేతం చెయ్యటానికి నారిశక్తి – వయోజన విద్యాకేంద్రాన్ని కీర్తిశేషులు ఎం కె. బేగ్ బిల్డింగ్ నందు ఈ నెల 22వ తేదీన విద్యాంజలి స్కూల్ వారి సౌజన్యం తో ప్రారంభించనున్నట్లు తెలియజేసారు. ఈ మహిళా వయోజన విద్యాకేంద్రాన్ని సంవత్సరం అంతా బ్యాచ్ ల వారీగా నిర్వహిస్తామని తెలిపారు. వారికి కావలిసిన పుస్తకాలు ఉచితంగా అందజేస్తామని చెప్పారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతటా విస్తరించేవిధంగా చర్యలు తీసుకుంటామని బేగ్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీ విద్యాంజలి స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో నారి శక్తి- స్త్రీ వయోజన విద్యా కేంద్రం ను చదువు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న వయోజన మహిళల కొరకు ఈనెల 22వ తేదీ నుంచి ఎంఎస్ బేగ్ సహకారంతో నిర్వహించనున్నట్లు చెప్పారు. చదువు నేర్చుకోవాలని మహిళలకు శిక్షణ ఇవ్వడానికి తమ టీచర్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మా విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 100 మంది ఈ కార్యక్రమంలో ఉచిత విద్యా శిక్షణ పొందడానికి సిద్ధమయ్యారని వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం. కఠారి జ్యోత్స్న, బురాడ నాగమణి, సుధీర్ కుమార్, షాలిని, ఖమర్ జహాన్, ప్రసన్న, లక్ష్మి, ఫర్హానా, జాబీనా బేగం సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో వైసిపి పై విరుచుకుపడ్డ : మంత్రి ఆనం

**ఆత్మకూరు ఏప్రిల్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూటమి కన్ను తెరిస్తే జగన్ అండ్ కోకు దబిడి దిబిడే అంటూ ఆత్మకూరు లో విలేకరుల సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గుర్తు చేశారు.జరుగుతున్న పనులు చెడగొట్టాలని చూడడం దుర్మార్గం అని ఐదేళ్లు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని పేర్కొన్నారు.తీర ప్రాంతాన్ని మీ ఎమ్మెల్యే లేఅవుట్లు వేసి దోచుకున్నారని తెలిపారు.మీ వాళ్ళ దోపిడీని ఎందుకు అడ్డుకోలేదని ఆయన ప్రశ్నించారు.జువ్వల దీన్నె కి వస్తే ఇక్కడ ఎవరికీ భయం లేదని తెలిపారు.సక్రమంగా మేము కన్ను తెరిస్తే ఎక్కడుంటారో తెలియదు అన్నారు.అభివృద్ధికి ఆటంకపరిస్తే ఎదురు తిరగాలని ప్రయత్నిస్తే జగన్నాథ రథచక్రాల కింద నలిగిపోతారని తెలిపారు.విధ్వంసం చేయడానికేనా జువ్వల దిన్నె పర్యటన అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు.ఎందుకులే అని ఊరకున్నాశీమితిమీరి పోవద్దు అనిబుద్ధి తెచ్చుకొని ఇళ్లల్లో ఉండండి లేదా బయటికి పోయి ప్రశాంతంగా



ఉండండని ప్రతిపక్ష నాయకులకు సూచన చేశారు.

## తహశీల్దారు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**చేజర్ల ఏప్రిల్ 14 (వార్తాప్రభ)** చేజర్ల మండల తహశీల్దారు కార్యాలయంలో స్థానిక తహశీల్దారు ఆర్.మస్తానయ్య ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశ రాజ్యాంగ సృష్టికర్త మహానుభావుడు అయిన డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రజలకు ఎంతో మేలు కలిగించే దిశగా ఉందని అటువంటి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ కి యావత్ భారతదేశం మొత్తం మీద వాడవాడలా అన్ని జిల్లా మండల గ్రామస్థాయిలో విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆయనను స్మరించుకుంటూ గుర్తు చేసుకుంటూ ఈ వేడుకలను జరుపుకోవడం చాలా ఆనందకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

### దేశంలో సమానత్వాన్నీ, సామాజిక న్యాయాన్ని అందించిన బిఆర్ అంబేద్కర్ -ఎమ్మెల్యే అరికపుడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ):** డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చందానగర్లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే దేశంలో సమానత్వం,సామాజిక న్యాయం సాధ్యమైందని అన్నారు.ఆయన ఆశయాలను అనుసరిస్తూ యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించిన బిఆర్ అంబేద్కర్

-మాజి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘన నివాళి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (వార్తాప్రభ):** డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితన నిర్మూలన కోసం చేసిన కృషి అమూల్యమని, రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాన న్యాయం కల్పించారని అన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు.అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు,మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా భారతీయజనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఉదయం భారతీయజనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ, కులవివక్షను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను సాధించి దేశానికి బలమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారు భారతదేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు.సమాన హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను స్థాపించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మన దేశం ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలవడానికి అంబేద్కర్ గారి రాజ్యాంగమే పునాది అని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాధ్యతగల పౌరులుగా ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డునాగలక్ష్మి,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఎస్ సి మోర్చా అధ్యక్షులు సర్వ సిద్ది రాజు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోలపల్లి గణేష్ బిజెపి రాష్ట్ర నాయకులు చారుగుడి శివలలి ,విశ్వనాథ్ ,కిరణ్ ,నందిగం కిషోర్ ,రత్నకుమారి,. పైలా సురేష్,పుల్లర్ కాట్ దిలీప్,పచ్చిపులుసు ప్రసాద్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

### - నివాళులర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 14, (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రగతి నగర్ మరియు సాయి నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శప్రాయుడని కొనియాడారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని పేర్కొన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక ఎదుగుదల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమానత్వంతో కూడిన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో దళిత సంఘాల ప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం సభ్యులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. జై భీమ్ నినాదాలతో ప్రగతి నగర్, సాయి నగర్ ప్రాంతాలు మారుమోగాయి.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు బీఆర్ అంబేద్కర్ ఎంపీపీ రామిశెట్టి



**ముదినేపల్లి, ఏప్రిల్ 14 (వార్తా ప్రభ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ముదినేపల్లి బస్టాండ్ సమీపంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ముదినేపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ,అంబేద్కర్ భావితరాలకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. నవ భారత నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర విశేషమైందని, సమాజంలోని అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు న్యాయం అందించాలనే లక్ష్యంతో రాజ్యాంగంలో అనేక కీలక అంశాలను చేర్చారని తెలిపారు.ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలుపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షుడు కోమటి విష్ణువర్ధన్, మాజీ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ గంటా సంధ్య, జిల్లా అధికార ప్రతినిధి మోత్రు ఏసుబాబు, సీనియర్ నాయకులు జాస్తి బాబు రాజేంద్రప్రసాద్, నిమ్మగడ్డ బిక్షాలు, బేతపూడి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రామరాజు, బత్తిన కిషోర్, మర్రివాడ సుధాకర్ రెడ్డి, మేడూరి వెంకటేశ్వరావు, సాక్షి సాయిబాబు, కూనపరెడ్డి సత్యనారాయణ, రంగిశెట్టి కొండ, బోయిన బోగేశ్వరావు, లేళ్ళ ఆంజనేయులు, ముత్యాల రాంబాబు, ప్రదీప్, దివి సతీష్, గండేపూడి చిన్ని, కారే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం అని నాయకులు పేర్కొన్నారు.

# ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

● నెహ్రూ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి తారకరామా వాకర్స్ క్లబ్ నివాళులు







**గుడివాడ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గుడివాడలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక నెహ్రూ చౌక్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తారకరామా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షులు బచ్చు రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులందరూ కలిసి అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన అందించిన రాజ్యాంగం భారతీయులందరికీ రక్షా కవచమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గరికపాటి సాంబశివరావుతో పాటు క్లబ్ తక్షణ మాజీ అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య, తమ్మినేని రామ్మోహన్రావు, దండమూడి సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ గురురాజు గవర్నమెంట్ హెూమియో ఆసుపత్రి నందు.. :** డాక్టర్ గురురాజు గవర్నమెంట్ హెూమియో ఆసుపత్రి నందు డా॥ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్ రావు, ఎస్ఎంఓ డాక్టర్ ఫ్లోరెన్స్, డాక్టర్ జ్యోతి, మెడికల్ ఆఫీసర్ డా॥ నాగేంద్ర, జూనియర్ డాక్టర్లు పాల్గొని డా॥ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర ని, ఆయన మన దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, పాటల రూపంలో ఆలపిస్తూ ఆయన ఘనకీర్తినీ తెలియచెప్పారు.

**చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు.. :** చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు 14.4.26 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు అట్లూరి నాగేంద్ర ప్రసాద్, అట్లూరి గోపి లు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రామ-స్తులు గ్రంథాలయ నిర్వహకులు జీ రత్నచంద్ర, స్వీపర్ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పిల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : సిఐటియు



**గుడివాడ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** పట్టణంలో పనిచేస్తున్న ఆర్పీలు మున్సిపల్ కమిషనర్ కు తమ సమస్యలను పరిష్కరించాలని మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఆర్పి లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్పీలు పలు డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని కమిషనర్ కి ఇచ్చి అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్ సి పి రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల వేతనాల బకాయిలను వెంటనే చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కింద పది లక్షలు ఇన్సూరెన్స్ కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి ఆర్పిని ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వార్డు రాజకీయ ఇన్చార్జిల వేధింపులు ఆపాలని, పని భారం తగ్గించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని, స్వావలంబన అభయహస్తం డబ్బును పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి జిల్లా అధ్యక్షురాలు ఏం. దీవెన, ప్రధాన కార్యదర్శి రూన్సీ, వి నిర్మల, రాణి, ఆదిలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, పద్మ, మునీరా, రమ్య కృష్ణ గుడివాడ పట్టణంలోని ఆర్పీలు పాల్గొన్నారు.

## జ్ఞానమే అసలైన ఆయుధం -నవ భారత నిర్మాతకు నీరాజనం




**కలిదిండి,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కలిదిండి మానవత శాఖ ఆధ్వర్యంలో కలిదిండి మార్కెట్ యార్డు నందు అధ్యక్షులు సూరట శ్యామలరావు గుప్తా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు అన్న పిలుపుతో సామాజిక విప్లవాన్ని సృష్టించిన మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. కేవలం ఒక వర్గానికి మాత్రమే కాకుండా, మహిళా హక్కుల కోసం, కార్మికుల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారు. దేశం గర్వించదగ్గ గొప్ప ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు మన బాబాసాహెబ్. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పెటేటి వివేకానంద, కన్వీనర్ గోదావరి సత్యనారాయణ, డైరెక్టర్ మారుబోయిన రత్నరావు, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి - డా.కె.అప్పారావు



**మైలవరం,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించ డానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని యల్.బి.ఆర్.సి.ఇ ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు.రాజ్యాంగ సృష్టి కర్త, దళిత ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వివక్ష లేని సమాజాన్ని సృష్టిశీచేందు కు, శాంతియుతంగా, సామరస్యంగా వివిధ వర్గాల విభేదాలను పరిష్కరించి సమాజాన్ని కలిపి ఉంచేందుకు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నూతనంగా అందించారని, ఆయన పట్ల నిజమైన గౌరవం, భక్తి ఉంటే రాజ్యాంగాన్ని నిజాయితీగా అనుసరించాలని తద్వారా అందరికి సమన్యాయం జరుగుతుంద ని తెలిపారు.యన్.యస్.యస్ .ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివహరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు రూపు మాపడానికి అంబేద్కర్ కృషి ప్రశంసనీయమని, చట్ట బద్ధ పాలన దిశగా ప్రజల్ని నడిపేందుకు అవినీతి రహిత న్యాయ వ్యవస్థ ను నిర్మించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కలశాల ఎస్.సి,ఎస్. టి సెల్ కోఆర్డినేటర్ ఆర్.ఆంజనేయులు నాయక్,యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివహరిప్రసాద్, ఎస్. ఉమామహేశ్వర రెడ్డి, యన్.సి.సి కోఆర్డినేటర్ ఆర్. పవిత్ర, యన్.ఎస్.ఎస్, యన్.సి.సి వాలంటీర్స్, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకులపాడు పాల ఉత్పత్తి దారుల కు బోనస్ పంపిణీ



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని కాకులపాడు పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం నందు 2025 – 2026 ఆర్థిక సంవత్సరం కు గాను మూడవ విడత నాలుగు నెలల బోనస్ 1,17,830 /- రూపాయలు 41 మంది పాల ఉత్పత్తి దారులకు చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతులమీదుగా అందజేశారు. అలాగే పశువులకు చూడి నిర్ధారణ చేసే సి బి టి కిట్టుల పనితీరు మరియు తిరగపొల్లె పశువుల గర్భం పరిస్థితి ఏ విధంగా ఉన్నదో తెలియజేసే ఏఐ గన్ వినియోగం గురించి తెలియ జేయడం జరిగింది. హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలో హనుమాన్ జంక్షన్ బి ఎం సి పరిధిలో చలసాని ఆంజనేయులు 9773 లీటర్లు , గోగులంపాడు బి ఎం సి పరిధిలో సత్యవతి, 13485 లీటర్లు , పల్లెర్ల మూడి బి ఎం సి పరిధిలో పర్వతనేని పవన్ కుమార్ గారు 9660 లీటర్లు సరఫరా చేసి ప్రథమ స్థానంలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాగంటి హరిబాబు, ఏ ఎం పి ఓ బావిశెట్టి వెంకటేశ్వరరావు, సంఘ పాలక వర్గ సభ్యులు , పాల ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు

## అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయం -మున్సిపల్ కమీషనర్ మనోహర్

-ఈనెల 20వ తేదీ వరకు అగ్నిమాపక శాఖ స్పెషల్ డ్రైవ్ : ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు





**గుడివాడ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** స్థానిక ఫైర్ స్టేషన్ లో అగ్నిమాపక శాఖ వారోత్సవాలను మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ మంగళవారం ప్రారంభించారు. ముందుగా జయంతి సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన, కమిషనర్ మనోహర్, అసిస్టెంట్ డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు, అమరవీరులకు స్మృతి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవగాహన కలిగించే ప్రచార గోడపత్రికలు, కరపత్రాలను కమిషనర్ ఆవిష్కరించారు. వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక శాఖ ఎగ్జిబిషన్ తిలకించిన కమిషనర్ కు.. అత్యాధునిక అగ్ని ప్రమాదాల నియంత్రణ సామాగ్రి పని తీరును ఫైర్ ఆఫీసర్ వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలను చైతన్యపరిచేలా వారోత్సవాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాల నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ వరకు పాఠశాలల్లో విద్యార్థులకు, ఆసుపత్రులు, రద్దీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కలిగించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వారోత్సవాల ర్యాలీలో, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో "దుడ్డు చిన్న" పుట్టినరోజు వేడుకలు



**గుడివాడ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ప్రముఖులు దుడ్డు వెంకటేశ్వరరావు (చిన్నా) 65 వ జన్మదినోత్సవం సందర్భంగా శిరీషా ఫౌండేషన్ వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, చిన్నారులకు మరియు మానవతా కుటుంబానికి, ఆర్యవైశ్య పెద్దలకు కేక్, పులిహోర విందును ఏర్పాటు చేశారు. వికలాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మానవతా ఆఫీస్ వరండా షెడ్ నిర్మాణానికి విరాళం ఇవ్వడమే కాకుండా బంధువులతో విరాళాలు ఇప్పించి షెడ్ నిర్మాణానికి ప్రముఖ పాత్ర వహించిన చిన్నా ఇంకా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, సేవాకార్యక్రమాలు చెయ్యాలని మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ గుడివాడ అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు -సతీమణి పూర్ణేందిర దంపతులు, కార్యదర్శి నందమూరి పద్మజ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ చలువాది మోహనరావు, ఆర్యవైశ్య ప్రముఖులు గంగరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దుడ్డు చిన్న కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పాఠశాల సిబ్బంది, మానవతాసభ్యులు కోన రామారావు, ఆర్యవైశ్య కల్యాణ మండపం అధ్యక్షుడు పోకూరి మోహన్రావు కమిటీ సభ్యులు కొత్తపల్లి నాగేశ్వరరావు రామలింగేశ్వర రావు, నాగేశ్వరశర్మ ఇతర సభ్యులు పాల్గొని దుడ్డు చిన్నకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## సమాజమే నిర్మాణమే డా.బిఆర్.అంబేద్కర్ లక్ష్యం

-జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి



**కాకినాడ,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** సమాజ నిర్మాణమే డా.బి.ఆర్.అంబేద్కర్ లక్ష్యం అని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్135వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. సమానత్వం,న్యాయం, స్వాభిమానంతో కూడిన సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యమని పేర్కొన్నారు.విద్యార్థులు అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేకంగా సూచిస్తూ,రోగుల పట్ల కరుణ, సేవాభావంతో వ్యవహరించడం, వృత్తి ధర్మాన్ని కట్టుబడి నిర్వర్తించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ప్రతి రోగికి సమాన వైద్యం అందించడం ద్వారా అంబేద్కర్ సమానత్వ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టరు అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆర్ఎంవో డా.కోమల, డీసీఎస్ఆరెమ్ఓ డా. మెహర్, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 1 కల్పన మౌళి , నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 ఫ్లోరెన్స్ , తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ కు నివాళులర్పించిన మైలవరం ఏఎంసీ చైర్మన్ పానకళ్ళ నవ్యశ్రీ




**మైలవరం,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ మంగళవారం మైలవరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగజ్జివన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించా రు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, జనసేన పార్టీ మైలవరం టౌన్ అధ్యక్షులు గజరావు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు జి.వి రవితేజ, ఏ.శివరాం ప్రసాద్,ప్రత్తి తిరుపతిరావు, కూసుమంచి కిరణ్ కుమార్,తోమ్ముంద్రు నవీన్,బచ్చు ఓంకార్,మాదాసు సుబ్బారావు, ఉయ్యూరు నాగరాజు, కళ్యాణ్, కె.రాంబాబు, శ్రీపాలశెట్టి వీరబాబు,చింతకింద నాగరాజు,బడే మియా,శివ, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన దార్శనికుడు అంబేద్కర్..

-జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ





**ఏలూరు,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన దార్శనికుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , జేసీ అభిషేక్ గౌడ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నారంటే అంబేద్కర్ రాజ్యంగంలో మనందరికి కల్పించిన హక్కులేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్య ద్వారా ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అంబేద్కర్ జీవితం ఒక ఉదాహరణనన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగాన్ని రచించే అవకాశాన్ని విద్యద్వారా ఆయన దక్కించుకున్నారన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ సమాజంలో ఏ కులానికో, మతానికో చెందినవారు కాదని, అంబేద్కర్ అందరివాడని, ప్రతీ ఒక్కరి స్వేచ్ఛగా జీవించాలన్నది ఆయన అభిమతమన్నారు. మహిళలకు రాజ్యంగంలో ప్రత్యేక హక్కులు కల్పించేందుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, ఆర్డీఓ కిషోర్, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఎస్డిసి భాస్కర్, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు , దేవరకొండ వెంకటేశ్వర్లు, మెండెం సంతోష్, మేతర అజేయ్, పల్లెల చంటి, బయ్యారపు రాజేశ్వరరావు, నేతల రమేష్, పోలిమేర హరికృష్ణ, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్, డిఆర్డిఏ ద్వారా మహిళలకు 13. 64 కోట్ల రూపాయల రుణాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , జేసీ అభిషేక్ గౌడ లు అందించారు.




ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, కార్యాలయ సిబ్బంది బి.ఆర్.అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు.

**-జి.కొండూరు,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :**

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ -కొల్లి నాగేశ్వరరావు

● బిజెపి ఆధ్వర్యంలో సినిమాహాల్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**జి.కొండూరు,ఏప్రిల్ 14 (వార్తాప్రభ) :** జి.కొండూరు గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిజెపి ఎన్టీఆర్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొల్లి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి గరికపాటి శ్రీనివాసరావు, స్థానిక మండల కార్యదర్శి నాగిరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కొల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్ర మ-రువని మహా నాయకుడని ఆయన ఆసయ సాధన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం శాఖామంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందన్నారు.అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృపారావు, వెంకటేష్ రావు స్టూడియో బాలాజీ, బేతపూడి పనింద్ర తదితరులు పాల్గొన్నారు.

